18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 13 జనవరి 2025 | పేజీలు 16



ఉపాధి హామీ పథకం అమలులో

# అనంత జిల్లా అగ్రస్థానంలో నిలవాలి

జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

అంకంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మినీ గోకులం షెడ్లు, హైడెన్ సిటీ ప్లాంటేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం అమలులో అనంత జిల్లాను అగ్రస్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. ఆదివారం బెలుగుప్ప మండలం అంకంపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రెండు మినీ గోకులం షెడ్లు (పశువుల షెడ్స్)ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అంకంపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు

03

వైఎస్సార్సీపి

# రాబందుల పార్టీ..!

తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

గత ఐదేళ్ల కాలంలో జరిగిన ఘటనలో బాధితులను ఎందుకు పరామర్శించలేదు

తిరుపతిలో జరిగిన దుర్ఘటన చాలా దురదృష్టకరం

జగన్ ఖాళీ కావడానికి ఆయన విధానాలే కారణం

పార్టీలోనే శత్రుత్వం పెరిగిపోయింది

ఐదేళ్ల కాలంలో కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారు

వారి కోసం ప్రత్యేక చొరవ చూపండి



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రాబందుల లాగా తయారయిందని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఎక్కడ శవం ఉంటే అక్కడ వాలిపోయి నీచ శవరాజకీయాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆదివారం నగరంలోని ఆయన జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.

అనంతపురం, మేజర్ న్యూస్



తిరుపతిలో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని ఆవేదనను వ్యక్తం చేశారు. మృతుల కు టుంబాలకి గాయపడిన వారికి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసాను కల్పించారన్నారు. మానవ తప్పిదం కారణంగా జరిగిన దుర్ఘటనకు చైర్మన్ ఈవో ఇతర సిబ్బందిని బాధ్యులను చేయడం సబబు కాదని తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో జరిగిన దుర్ఘటనల సమయంలో ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కచ్చులూరు బోటు ప్రమాదంలో 39 మంది మృత్యువాత పడితే జగన్ వెళ్ళాడా? అంటూ ప్రశ్నించారు. అన్నమయ్య ప్రాజెక్టు ఘటనలో 33 మంది చనిపోతే నువ్వు ఎందుకు పోలేదని ప్రశ్నించారు. ఆ ఘటన జరగడానికి కారణం గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని తెలిపారు. ప్రాజెక్టులోని ఇసుక మట్టిని ఇష్టానుసారంగా దోపిడీ చేశారన్నారు. దానివల్లనే అక్కడ ప్రమాదం చోటుచేసుకుని సామాన్య ప్రజలు చనిపోయారు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో సంఘటనలతో మృతి చెందిన ప్రతి ప్రాంతానికి వెళ్లి చంద్రబాబు వారి పరామర్శించారని, నీచ రాజకీయాలను చేయలేదని స్పష్టం చేశారు. కానీ ప్రస్తుతం ఉన్న వీరు నీచ రాజకీయాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.

03



# జంతర్ మంతర్ మాయ!!

- పైన పటారం లోన లొటారం
- నిర్వహణలో నియమ నిబంధనలకు తిలోదకాలు
- పండుగ వేళ వసూళ్లే లక్ష్యంగా ఎఫ్ కే ఎగ్జిబిషన్ ఆరంభం
- చోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు

మాయలోడు సినిమాలో హీరో రాజేంద్రప్రసాద్ మాయా లేదు మోసం లేదు అంతా కనికట్టు అంటూ కూటికోసం బతుకుతెరువు కోసం ప్రేక్షకులను మెప్పించాడు.

08

అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం బూదగవి గ్రామంలో వెలసిన శ్రీ సూర్యనారాయణ స్వామి భక్తుల చేత విశేష పూజలందుకుంటు, వారి పాలిట కొంగు బంగారంగా భక్తుల ఆయురారోగ్యాలకు అభయమిస్తూ విరాజిల్లుతున్నారు. ఆదివారం సూర్యోదయం నుంచి నిర్ణీత సమయంలో ఆదిత్యున్ని దర్శించుకుంటే సర్వ రోగాలు నయమై ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని పురాణాలు చెబుతాయి.

ఉరవకొండ, మేజర్ న్యూస్



# ఆయురారోగ్యాలకు అభయం

బూదగవి సూర్యనారాయణని దర్శనం..

- ఆదిత్యునికి హనుమంతుని సాష్టాంగ నమస్కారం ఆలయ ప్రత్యేకత
- దక్షిణాది ముఖముగా వెలసిన ఏకైక దేవాలయం
- రాష్ట్రంలో రెండవది, దక్షిణ భారతదేశంలో మూడవది



02



నాడు-నేడు అంటే

# ఎమ్మెల్యే దగ్గుపాటి చేతల్లో చూపించారు

6నెలల్లో నియోజకవర్గంలో రోడ్ల రూపు రేఖలు మార్చేస్తున్నారు

వేగంగా రోడ్ల నిర్మాణంపై అర్బన్ నియోజకవర్గ ప్రజల హర్షం

ఎమ్మెల్యే దగ్గుపాటి మార్క్ ఏంటో ప్రజలు చూస్తున్నారంటూ చర్చ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గతంలో నాడు -నేడు అంటూ పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం చేస్తే.. అసలు పదానికి నిజమైన అర్థాన్ని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేతల్లో చూపించారని నియోజకవర్గంలో ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా రోడ్ల విషయంలో వచ్చిన మార్పు పై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో ప్రధానంగా రాంనగర్ 80ఫీట్ రోడ్డు, రుద్రంపేట నుంచి పివికేకే కళాశాల వరకు ఉన్న రోడ్లు తీవ్ర అధ్వాన్న పరిస్థితుల్లో ఉండేవి. ఈ మార్గంలో వెళ్లాలంటే

మిగతా 03

## రోడ్డు ప్రమాదాల కట్టడి కోసం జల్లిపల్లి టోల్ గేట్ వద్ద ప్రతిరోజూ 'ఫేస్ వాష్ అండ్ గో'

కూడేరు సీఐ రాజు



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం జల్లిపల్లి టోల్గేట్ వద్ద రోడ్డు ప్రమాదాల కట్టడి కోసం సీఐ రాజు 'ఫేస్ వాష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ పి జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కూడేరు మండలం జల్లిపల్లి టోల్ గేట్ వద్ద పోలీసులు రోడ్డు ప్రమాదాల కట్టడి కోసం ప్రతీరోజూ 'ఫేస్ వాష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. శనివారం అర్ధరాత్రి నుండి ఆదివారం తెల్లవారుజాము వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. టోల్ గేట్ గుండా వెళ్తున్న వాహనాల డ్రైవర్లకు అర్ధరాత్రి దాటాక ఆపి ముఖం నీటితో కడిగించి జాగ్రత్తగా వెళ్లాలనీ సూచించి పంపారు. ఆదివారం తెల్లవారుజామున వరకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడేరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జలజీవన్ పథకం ద్వారా మంచినీటి సౌకర్యం



అనంతపురం, మేజర్ న్యూస్ : రామగిరి మండలం గ్రామపం చాయతీ కంచి కుంట గ్రామంలో స్వచ్ఛ జలజీవన్ పథకం ద్వారా మంచినీటి పథకం ద్వారా కంచి కుంట గ్రామానికి మంచినీటి సౌకర్యం ప్రభుత్వం ద్వారా అందించినందుకు కంచి కుంట గ్రామ ప్రజలకు శు భాకాంక్షలు తెలియ జేస్తున్నాం. ఈ సందర్భంగా కంచి కుంటే గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు దుర్గప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ మంచి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు, పరంధామ యాదవ్ , కుంటిమద్ది రంగప్ప, రామగిరి మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ సుధాకర్ యాదవ్ మరియు తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్ నాయుడు, శివ కుమార్, రామగిరి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మరియు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, కంచుకుంట గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలి

**ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు - రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నుల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నుల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ ఎంతో ముఖ్యమైన పండుగని, మూడు రోజులపాటు నిర్వహించుకునే ఈ పండుగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలని కోరుకున్నారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారని, మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభమవుతుందని, ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారన్నారు. సంక్రాంతిని ప్రజలంతా మూడు రోజులపాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారన్నారు. సంక్రాంతి పండుగను మొదటి రోజు భోగి మంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పితృ దేవతల, దేవుళ్ళ పూజలతో, మూడవ రోజు గో పూజలతో మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుందని, ఈ పండుగను పెద్ద పండుగగా ఆంధ్రులు జరుపుకుంటారన్నారు. ప్రజలంతా భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను సుఖ సంతోషాలతో, భోగభాగ్యాలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు మంత్రి తెలియజేశారు.

## వివేకానంద జీవితం యువతకు మార్గదర్శం..

**మాజీ ఏపీఎస్ఆర్టీసీ గౌరవ అధ్యక్షులు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండ పునాటి రమేష్**





అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం అనంతపురం, రూడ్ సెట్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలను ఘనంగా రూడ్ సెట్ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఏపీఎస్ఆర్టీసీ గౌరవ అధ్యక్షులు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండ పునాటి రమేష్ పాల్గొని స్వామి వివేకా నంద జీవితం యువతకు మార్గదర్శమని తెలియజేశారు.ఇనుప కండరాలు ఉక్కు నరాలు కలిగిన వందమంది యువతను ఇస్తే దేశానికి స్వేచ్ఛ స్వతంత్రాలు తీసుకువస్తానని తెలియజేసిన స్వామి వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తి దాయ కమని ఆయన చూపిన మార్గంలో యువత నడిచి త మ లక్ష్యాలను చేరుకోవాలని తెలియజేశారు. అనంతరం కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం ఇంచార్జ్ శ్రీనివాస్ ప్రసంగించారు కార్యక్రమం లో యువజన జాగృతి సొసైటీ వ్యవస్థాపకులు వెంకటేష్, రూడ్ సెట్ రిసోర్స్ పర్సన్ ఉషారాణి గారు, యంగ్ లీడర్ శ్రీవిద్య, నెహ్రూ యువ కేంద్ర కార్యాలయ సిబ్బంది సాయినాథ్, సుదర్శన్ రెడ్డి, మణికంఠ, దినేష్, వినయ్, సాయి, జాతీయ యువ కార్యకర్తలతో పాటు 500 మందికి పైగా యువతియువకులు పాల్గొన్నారు.

## ఆయురారోగ్యాలకు అభయం

▸▸ మొదటి పేజీ తరువాయి



ప్రతి ఆదివారం నిత్య పూజలు నిర్వహించుట ఇక్కడి ఆలయ ప్రత్యేక ఆనవాయితీ. అనంతపురం జిల్లా నుంచే కాకుండా కర్ణాటక, ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఆదివారం విశేషంగా తరలివచ్చిన భక్తులు ఆదిత్యున్ని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకుంటారు. అక్కడే వెలసిన మహా శివుడు భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్నారు.

**ఆలయ విశిష్టత :** ఈ దేవస్థానం అతి ప్రాచీన సూర్య దేవాలయం. ఇది చోళ రాజుల కాలం 13వ శతాబ్దం నాటి దేవాలయం. ఈ దేవాలయం మన రాష్ట్రంలో 2వదిగా, దక్షిణ భారతదేశంలో 3వదిగా, యా వత్తు భారతదేశంలో 8వ దేవాలయంగా, ప్రపంచంలో దక్షిణాది ముఖముగా ఉన్న ఏకైక సూర్య దేవాలయంగా చరిత్రకారులు చెబుతున్నారు. మన శాస్త్ర ప్రమాణంగా దక్షిణ దిక్కు అధిపతి అయిన తన కుమారుడు యమదేవుడు కావున ఈ దేవాలయంలో పూజ, యజ్ఞ, సూర్య నమస్కారాలు చేసిన, లేదా చేయించిన అప మృత్యు భయం పోయి సర్వరోగములు నయం అవడం తథ్యం. ఇక ఇక్కడి దేవస్థానంలో విశేషం సూర్యనారాయణ స్వామికి తన ముఖ్య శిష్యుడు రామావదూత హనుమంతుడు సాష్టాంగ నమస్కారం చేయడం ఇక్కడి విశేషం. శ్రీ సూర్య భగవానుడు దక్షిణ దిక్పాలకుడైన తన కుమారుడు యమధర్మరాజు ను చూచుతున్నందున శ్రీ సూర్యనారాయణ ని ఆరాధన చేసినట్లయితే స్వామి కృప వల్ల ఆరోగ్యం, ఐశ్వర్యం, విజయం లభిస్తాయి.

**ఆలయ విశేషం :** మన భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లాలో ఉంటూ 182దేశాలలో ఆరాధ్య దైవంగా భావించే కలియుగ దైవం భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్య సాయిబాబా ఉరవకొండలో ఉంటున్న సమయంలో ఈ దేవాలయం కు ప్రతినిత్యం వచ్చి అభిషేకం, అర్చన తన స్వహస్తాలతో చేసేవారని తన జీవిత చరిత్రలో పేర్కొనడం విశేషం.

**ఆలయ ప్రత్యేకత :** ప్రతి ఏట రథసప్తమి పర్వదినాన విశిష్ట పూజలు నిర్వహించుట ఇక్కడ ఆలయ ప్రత్యేకత . రథసప్తమి పర్వదినాన శ్రీ సూర్య దేవాలయం నందు అరుణ యాగం నిర్వహించబడును. హాజరైన సమస్త భక్తజనానికి శ్రీ సూర్యనారాయణ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాల పంపిణీ, అన్నదాన వితరణ జరుగును. ప్రతి సంవత్సరం మాఘశు ద్ధ సప్తమి ( రథసప్తమి) పర్వదినాన ఈ కార్యక్రమం జరుగుట ఇక్కడి ఆనవాయితీ.

## గ్రామ సమగ్రాభివృద్ధికి కలసి పనిచేద్దాం

**ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పిలుపు.**



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్: గ్రామ సమగ్రాభివృద్ధిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కలసికట్టుగా శ్రమిద్దామని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బొమ్మనహాల్ మండలం కొలగాణ హళ్లిలో ఉపాధిహామీ కింద నిర్మించిన సిసి రోడ్డును ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన " పల్లె పండుగ " గ్రామసభలో కాలవ మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లుగా స్తంభించిన అభివృద్ధి చంద్రబాబు రాకతో పట్టాలెక్కిందన్నారు. గ్రామీణ అభివృద్ధికి మంత్రి పవన్ కళ్యాణ్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో అంతర్గత రహదారులు, రైతాంగానికి ప్రయోజనం చేకూర్చే గోకులాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో రూ.16.46 కోట్లతో 421 సిసి రహదారులు పనులు ప్రారంభించి ఇప్పటి వరకు రూ.13.15కోట్ల విలువైన 337 పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన పనులు పది రోజుల్లో పూర్తి చేయాలని అధికాలకు సూచించారు. అలాగే 328 గోకులాలు మంజూరు కాగా, 219 ప్రారంభమై 113 మాత్రమే పూర్తి చేయడం జరిగిందన్నారు. గోకులాల నిర్మాణంలో వేగం పెరగాలన్నారు. బొమ్మనహాళ్ మండలానికి మంజూరైన 83 సిసి రోడ్లలో 79 పూర్తికాగా కేవలం 4 మాత్రమే పూర్తి చేయాల్సి ఉన్నాయన్నారు. రోడ్ల పనుల్లో ప్రథమ స్థానంలో ఉండేలా పనిచేసిన వాటికి అభినందనలు తెలియచేశారు. గోకులాల నిర్మాణంలో మాత్రం 31లో కేవలం 12 పూర్తి అయ్యా యని, వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ నెలాఖరు నాటికి అన్ని పనులు పూర్తి అయ్యేలా అధికారులు ప్రతిపాద నలతో ముందుకు వెళ్లాలన్నారు. గ్రామాల్లో ఎక్కడకు వెళ్లినా గత తెలుగుదేశం ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధే కనిపిస్తోందని వివరించారు. ఐదేళ్ల జగన్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. అందుకే 2024 ఎన్నికల్లో చరిత్రలో ఎవరికి లభించనంత భారీ మెజార్టీ తో కూటమి ప్రభుత్వాన్ని అందలం ఎక్కించారన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందుతోం దన్నారు. ప్రజా శ్రేయస్సు, అభివృద్ధి లక్ష్యం గా ఎల్లప్పుడూ పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆదరించాలని కోరారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సాహించాలి యువత సోషియల్ మీడియా ప్రభావం తో , గ్రామీణ క్రీడల పట్ల ఆసక్తి తగ్గి పోతోందని ఆవేదన వ్యక్తంచేశారు. కావున గ్రామీణ క్రీడలను ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందన్నారు. బొమ్మనహాళ్ మండల కేంద్రంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు పేరుతో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ రాజ్ అధికారులు, టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడి పందేలు నిర్వహించుట, పాల్గొనుట చట్టరీత్యా నేరం

**- జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : కోడిపందెములు నిర్వహించుట మరియు పాల్గొనుట చట్టరీత్యా నేరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. బెలుగుప్ప మండలం అంకంపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో "కోడి పందెములు నిర్వహించుట పాల్గొనుట చట్టరీత్యా నేరమని" అనే పోస్టర్లను జిల్లా కలెక్టర్ చేత విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోడిపందాలు నిర్వహణ మరియు పాల్గొనుట చట్టరీత్యా నేరమని ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 10 ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ 1974 మరియు సెక్షన్ 34 జంతుహింస నివారణ చట్టం 1960 ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ జిపి వెంకటస్వామి, సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస గుప్తా, ఎంపీపీ పెద్దన్న, సర్పంచ్ రుద్రానంద, ఎంపీటీసీ ప్రభావతి, మండల టిడిపి నాయకులు, బెలుగుప్ప పశువైద్యాధికారి డాక్టర్ రమేష్, కళ్యాణదుర్గం మండల పశువైద్యాధికారి డాక్టర్ మంజునాథ్, గ్రామనాయకులు, వెటర్నరీ అసిస్టెంట్లు, బెలుగుప్ప మరియు కళ్యాణదుర్గం మండల పశు సంవర్ధక సహాయకులు, గోపాలమిత్రులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం అమలులో అనంత జిల్లా అగ్రస్థానంలో నిలవాలి

▸▸ మొదటి పేజీ తరువాయి



మదన్ మోహన్, ఎం.భాస్కర్‌లకు మినీ గోకులం షెడ్ లను ఒక్కొక్కటి రూ.2.30 అంచనా వ్యయంతో మంజూరు చేయగా, అందులో 10 శాతం లబ్ధిదారుల వాటాతో షెడ్లు నిర్మించడం జరిగింది. మినీ గోకులం షెడ్ లను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.9.62 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన హైడెన్ సిటీ ప్లాంటేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పాఠశాల ఆవరణంలో చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద మినీ గోకులం షెడ్లు, హైడెన్ సిటీ ప్లాంటేషన్‌ను ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో చిత్తూరు జిల్లాకు అత్యధికంగా మినీ గోకులం షెడ్లు మంజూరు చేయడం జరిగిందని, అనంతరం రెండవ స్థానంలో అతి ఎక్కువగా అనంతపురం జిల్లాలో 1,627 షెడ్లు మంజూరు చేయడం జరగగా, అందులో జిల్లాలో ఇప్పటి వరకు 600కు పైగా మినీ గోకులం షెడ్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. షెడ్ల నిర్మాణం పూర్తి చేయడంలో జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచిందన్నారు. గ్రామాల్లో పశువుల పై ఆధారపడి జీవిస్తున్న రైతాంగానికి వేలు చేయాలని మినీ గోకులం షెడ్లు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. మినీ గోకులం షెడ్లను ప్రతి ఒక్కరూ సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. షెడ్లు కావాలని ఎవరైనా అడిగితే ఎంపీడీవో ద్వారా పంపిస్తే వాటిని కూడా మంజూరు చేస్తామన్నారు. మంజూరు తీసుకున్న వాటిని వేగంగా పూర్తి చేయాలని, ఇందుకు సంబంధించి ఇసుక, సిమెంట్, ఇతర మెటీరియల్ ను తెప్పించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మినీ గోకులం షెడ్ ల మంజూరు, నిర్మాణంలో బాగా పనిచేస్తున్న డ్వామా పిడి, అధికారులను, సిబ్బందిని అభినందించారు. రానున్న వేసవిలో ఉపాధి హామీ పథకం కింద పొలాల్లో ఉపాధి పనులు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో శ్రీకాకుళం, అనంతపురం, ప్రకాశం జిల్లాలలో పొటెన్షియల్ బాగా ఎక్కువ ఉందని, పథకం అమలులో అనంత జిల్లా ను అగ్రస్థానంలో నిలపాల న్నారు. ఉపాధి హామీ పథకం ఎంతో మంచి పథ కం అని, ఉపాధి పనుల్లో అందరూ పాల్గొనాలని, గ్రామస్థాయిలో గ్రామస్తు లు సంపూర్ణంగా ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, నిత్యం ఈ పథకంపై సమీక్ష నిర్వహిస్తూ పనులు బాగా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సలీం భాష, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, వెటర్నరీ ఏడి శ్రీనివాస గుప్తా, ఎంపీపీ పెద్దన్న, జెడ్పిటిసి మమత, సర్పంచ్ రుద్రానంద, ఎంపీటీసీ ప్రభావతి, తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏపీఓ సూర్యప్రకాష్, వెటర్నరీ డాక్టర్ రమేష్, కళ్యాణదుర్గం డాక్టర్ మంజునాథ్, ఆర్ఐ రమాదేవి, మండల టిడిపి నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, పురుషోత్తమ నాయుడు, హనుమంతచౌదరి, రాధాకృష్ణ, దబ్బర లక్ష్మీనారాయణ స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపి రాబందుల పార్టీ..!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎల్ జి పాలిమర్స్ ఘటనలో 13 మంది మృత్యువాత పడితే ఎయిర్పోర్ట్ లో దిగిన జగన్మోహన్ రెడ్డి మొదట ఎల్ జి సంస్థ ప్రతినిధులతో మాట్లాడి ఆ తర్వాత బాధితులను పరామర్శించారు అన్నారు. వారితో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. రుయా ఆసుపత్రిలో 12 మంది చనిపోతే ఏం చేశారని ప్రశ్నించారు. కృష్ణాజిల్లాలో జెసి దివాకర్ బస్సు ప్రమాదానికి గురై ఇద్దరు డ్రైవర్లు చనిపోతే జగన్ రోజా నానా హంగామా చేశారన్నారు. ఫోరెన్సిక్ రిపోర్టు గంటలలోనే రావాలని అప్పటి ఎస్పీ కలెక్టర్లను బెదిరించారన్నారు. ఈ సంఘటన జరిగిన మరుసటి రోజే కనిగిరి వద్ద స్కూల్ బస్సు ప్రమాదం జరిగిందన్నారు. కానీ ఆరోజు ఎందుకు స్పందించలేదన్నారు. ఫోరెన్సిక్ రిపోర్ట్ రావడానికి పది రోజుల పై పడుతుందని కనీస అవగాహన లేకుండా వ్యవహరించి కేవలం తన స్వార్ధ రాజకీయాలతో భ్రష్టు పట్టించారన్నారు. నేడు ఇంతటి దిగజారడానికి కారణం జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఆయన పార్టీలో ఆయనకే శత్రుత్వం ఉందన్నారు. దీంతో నాయకులు ఎవరు ఆయనను నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. ఆయన విధానాలతో పార్టీ మొత్తం ఫేడ్ అవుట్ అయిందని తెలిపారు.

## రోజమ్మా తగ్గు.. నోరు అదుపులో పెట్టుకో..

రోజమ్మ నోరు అదుపులో పెట్టుకుని వ్యవహరించాలని జేసి ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. మంత్రిపై నిందలు వేసే కనీస అర్హత ఆమెకు లేదన్నారు. ఏసీ సుబ్బారెడ్డి 1932లోనే రాజకీయాలలో ఉన్నారనే వాస్తవాన్ని తెలుసుకోవాలన్నారు. 60లోనే వారి కుటుంబం నుంచి మంత్రి పదవిని పొందా రన్నారు. తెలుగులో సామెత గుర్తు చేశారు. ఒక కుటుంబం గురించి మాట్లాడాలంటే ఇటు ఏడు తరాలు అటు ఏడు తరాలు చూడమన్నారని తెలిపారు. ఆనం కుటుంబం తమ కుటుంబం ప్రస్తుతం ఏడు తరాల రాజకీయ వ్యవహారాన్ని నడుపుతున్నామని తెలిపారు. దేశానికి స్వాతంత్రం రాకమునుపే ఆనం ఫ్యామిలీ నెల్లూరు మున్సిపల్ చైర్మన్గా పనిచేశారని నిజాన్ని తెలుసుకోవాలన్నారు. కేవలం నోరు ఉందనీ తైతక్కలాడడం కాదని వాస్తవాలను గుర్తుంచుకోవాలని తెలిపారు. తిరుమల తిరుపతికి సంబంధించిన టోకెన్లను అమ్ముకొని బెంజ్ కారు కొనిన వాస్తవం రాష్ట్ర మొత్తం తెలుసన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేస్తే మొత్తం వ్యవహారం బయటకు వస్తుందని తెలిపారు. ఆనాడు చంద్రబాబు నాయుడు పుణ్యాన రాజకీయాలలోకి వచ్చావు అన్నారు. వాస్తవాలు గుర్తుంచుకుంటే బాగుంటుందని హితవు పలికారు.

## కార్యకర్తలను గుర్తించండి..

పార్టీకి ప్రధాన బలం కార్యకర్తలు. వారు లేకపోతే పార్టీల మనుగడ సాగదు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని గట్టిగా నిలబడ్డారు. కనీసం గుళ్ళకు వెళ్ళిన అక్రమ కేసులను బనాయించి పోలీసులతో తీవ్ర ఇబ్బందులకు గురిచేసారన్నారు. గతంలో ఉన్న పోలీసులు ప్రస్తుతం లేరన్నారు. చిన్న చిన్న విషయాలకు హౌస్ అరెస్టులు చేసి బయటికి రాకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన సంఘటనలు గుర్తుంచుకోవాలన్నారు. 890 కేసులు ఒక్క తాడిపత్రి పట్టణంలోనే పెట్టారని జైలుకు పంపారు.. భూములను ఆక్రమించి అనేక ఇబ్బందులను కార్యకర్తలు ఎదుర్కున్నారని తెలిపారు. వారిని గుర్తుంచుకొని వారి సంక్షేమానికి ప్రత్యేకంగా చొరవ చూపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకంగా విన్నవించారు. తాను ఎప్పటికీ పార్టీ కోసం పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు. కార్యకర్తలు కూడా గుర్తుంచు కోవాలని ప్రస్తుతం వైఎస్ఆర్సిపి వారిని బయటికి రాకుండా అడ్డుకోవాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని గ్రామ గ్రామంలో ఘనంగా నిర్వహించారని తెలిపారు. తమ కార్యకర్తలు తలుచుకుంటే ఇది సాధ్యమయ్యేదా. అంటూ ప్రశ్నించారు. ఆనాడు చంద్రబాబుకు దండ వేయాలన్న లోకేష్ తన పాదయాత్రను కొనసాగించాలన్న ఎన్నో ఇబ్బందులకు గురిచేసారని వాటిని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అలాంటి పరిస్థితులు లేవని ఆయన తెలిపారు. కార్యకర్తలకు అండగానిలవాలని పిలుపునిచ్చారు.

# నాడు-నేడు అంటే ఎమ్మెల్యే దగ్గుపాటి చేతల్లో చూపించారు

▸▸ మొదటి పేజీ తరువాయి

వాహనదారులు భయపడే పరిస్థితి ఉండేది. మోకాలి లోతులు గుంతలు, దుమ్ము ధూళితో ఇబ్బందులు పడే వారు. వీటిని బాగు చేయాలని ఎన్నో సార్లు విజ్ఞప్తులు చేసినా గత ప్రభుత్వంలో పట్టించుకోలేదు. ఎన్నికల ప్రచార సమయంలోనే ఈ రోడ్ల దుస్థితి గురించి స్థానికులు దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. ఆ తర్వాత ఎమ్మెల్యే అయ్యాక ఈ పనులపై దగ్గుపాటి ఫోకస్ చేశారు. వెంటనే నిధులు మంజూరు చేయించి రోడ్డు పనులు ప్రారంభించారు. కేవలం ఆరు నెలల వ్యవధిలోనే ఈ రోడ్ల రూపు రేఖలు మార్చేశారు. సరిగ్గా ఆరు నెలల క్రితం ఈ మార్గం వచ్చిన వారు.. ఇప్పుడు ఇదే మార్గంలో వస్తే గుర్తు పట్టలేని విధంగా మార్చేశారు. దీనిపై ప్రయాణికులే కాకుండా స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాడు రోడ్లు ఎలా ఉన్నాయో నేడు రోడ్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు ప్రజలు చర్చించుకుంటున్నారు. అభివృద్ధి విషయలో ఎమ్మెల్యే దగ్గుపాటి మార్క్ ఏంటో ప్రజలు ఇప్పటికే చూశారని అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని వారు అంటున్నారు.

# నక్కలపల్లి శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ పోతన భాగవత సప్తాహ కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించబడుతున్న పోతన భాగవత సప్తాహ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు అయిన ఆదివారం 12వ తేదీ (వివేకానంద జయంతి)న ప్రహ్లాద చరిత్ర ను జ్ఞానభారతి విద్యా సంస్థలు మరియు లిటిల్ రోజెస్ ఇంగ్లీషు మీడియం స్కూల్, కళ్యాణదుర్గం విద్యార్థులు పాల్గొని చదివి వినిపించారు. అలాగే వామనావతారంను శ్రీ చైతన్య స్కూల్, కళ్యాణదుర్గం ఆలపించారు. అందరికీ చెందిన ఈ కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేయడంలో అందరం భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నక్కలపల్లి గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండలంలోని సోమలాపురం ఉన్నత పాఠశాల 2002 పదో తరగతి బ్యాచ్కు సంబంధించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఆప్యాయంగా పలకరించుకుని సంభాషించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో 2002 పదో తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రగతిని పట్టాలెక్కించారు - ప్రభుత్వ విప్ కాలవ



**రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్** : ప్రగతి రథాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టాలెక్కించారని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. కనేకల్లు మండలం బెణికల్లు గ్రామంలో ఉపాధి కింద నిర్మించిన సిసి రోడ్డు, గోకులం షెడ్లను ఆదివారం ఆయన ప్రారంభించారు. గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ప్రజలిచ్చిన భారీ మెజార్టీకి కృతజ్ఞతను ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి రూపంలో ప్రజలకు చేసి చూపుతున్నారన్నారు. ఆయన నాయకత్వంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో అభివృద్ధి పనులు వేగం అందుకొన్నాయన్నారు. రైతాంగానికి ఉపయుక్తంగా గోకులాల నిర్మాణం జరుగుతోందన్నారు. కనేకల్లు మండలంలోని రూ.4.10 కోట్ల విలువైన 93 సిసి రోడ్డు పనులు ప్రారంభించి 70పనులు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో అభివృద్ధి అడుగంటి పోయిందని ఆరోపించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర చేసుకొన్న అదృష్ట మన్నారు. బాబు పాలనలో చేస్తున్న పనులను ప్రజానీకం గమనిస్తోందన్నారు. రాబోయే నాలుగున్నారేళ్లలో మరింత అభివృద్ధిని చూస్తరని ఆయన వివరించారు.

**శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవస్థానము**

**కసాపురం (గ్రా), గుంతకల్లు (మం), అనంతపురము (జిల్లా)**

**ఇ-టెండరు-సీల్డు టెండరు-బహిరంగ వేలము ప్రకటన**

**ఆర్.సి.నెం.ఐ/33/2025-3, తేది.11.01.2025**

శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవస్థానము, కసాపురం ((గ్రా), గుంతకల్లు (మం), అనంతపురము జిల్లా హక్కు భుక్తములని క్రింద తెలిపిన ఐటములకు అనగా వ.నెం.1 నుండి 4 వరకు కేవలము సీల్డు టెండరు మరియు వ.నెం. 5 నుండి 9 వరకు బహిరంగ వేలము మాత్రమే తేది 31-01-2025న నిర్వహించబడును.

| వ.నెం. | టెండరు వివరములు | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | ఎ.సి.లు & గీజర్స్ ఎ.ఎమ్.సి చేయుట | 01.04.2025 To 31.03.2026 | 5,000/- |
| 2. | సి.సి కెమెరాలు ఎ.ఎమ్.సి. చేయుట | do | 5,000/- |
| 3. | కసాపురము గ్రా॥ పరిధిలోని స॥ 70 ఎ॥ 34:11 సెంట్లలో కంపచెట్లను తొలగించుట | నెల లోపు | 25,000/- |
| 4. | పొలికి గ్రా॥, లో సర్వే నెం 335 ఎ॥23:75 సెంట్లు లో కంపచెట్లను తీసి చదను చేయుట | నెల లోపు | 25,000/- |
| 5. | పాత ఇత్తడి, ఇనుము & ప్లాస్టిక్ వగైరా వున్నది వున్నట్లుగా ద్వారా విక్రయించుట | As it is | 5,000/- |
| 6. | పాత క్వాలిస్ కారు బహిరంగవేలము ద్వారా విక్రయించుట | As it is | 5,000/- |
| 7. | ఎరువు వున్నది వున్నట్లుగా బహిరంగవేలము ద్వారా విక్రయించుట | As it is | 5,000/- |
| 8. | ఖాళీ ఆయిల్, నెయ్యి & గోడంబి డబ్బాలు వున్నవి వున్నట్లు విక్రయించుట | As it is | 5,000/- |
| 9. | 2024 ఇరుముడి బియ్యము విక్రయించుట | As it is | 5,000/- |

**గమనిక:-** వరుస నెం.5 నుండి 9 వరకు గల ఐటములకు పాట ముగిసిన వెంటనే హెచ్చు మొత్తములు చెల్లించవలసియుండును.

✦ సీల్డు టెండరు (ఆఫ్‌లైన్) నందు పాల్గొనువారు తేది. 28.01.2025 ఉ॥ 09:00 గం॥ నుండి తేది. 30.01.2025 సా॥6:00 గం॥ల లోపు షెడ్యూలు ఖరీదు రూ.2,000/-లు చెల్లించి షెడ్యులు పొందవచ్చును.

✦ సీల్డు టెండరు షెడ్యూళ్ళను తేది. 31.01.2025 కార్యాలయము నందు ఉంచు టెండరు బాక్స్ నందు ఉ॥11:00లోపు దాఖలు చేయవలెను.

✦ బహిరంగ వేలములు తేది. 31.01.2025న దేవస్థానము కార్యాలయము నందు ఉ॥10:00 గం॥ నుండి ప్రారంభమగును. ఇతర వివరములకు దేవస్థానము కార్యాలయ ఫోను నెం.9491000655, 9441053005, 9441052069 ద్వారా సంప్రదించవచ్చును.

సం/- కె.వాణి
ఉపకమీషనరు & కార్యనిర్వహణాధికారి

## యువత చేతిలోనే దేశ భవిష్యత్తు

### స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత రాణించాలి.. మంత్రి సత్యకుమార్



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రపంచంలోనే యువకుల జనాభా అత్యధికంగా ఉన్న దేశం భారతదేశం అని, నేటి యువత దేశ భావి భారత నిర్మాతలని ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు స్థానిక రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రిగారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచానికి భారత ఆహార్యాన్ని, ఔన్నత్యాన్ని చాటి చెప్పి, అంతర్జాతీయ స్థాయిలో సనాతన ధర్మాన్ని పరిచయం చేసిన వ్యక్తి స్వామి వివేకానంద గారు అని ఆయన పేర్కొన్నారు. ఆ మహనీయుడి స్ఫూర్తితో నియోజకవర్గ యువత దేశ స్థాయిలో రాణించాలని లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ వారితో నియోజకవర్గ నిరుద్యోగ యువతకు సివిల్స్ నందు ఉచిత శిక్షణను అందిస్తున్నామని తెలిపారు. అలాగే నన్ను అక్కున చేర్చుకుని ముందుకు నడిపిస్తున్న నియోజకవర్గ యువతీయువకులకు ఒక అన్నగా నేనున్నాను అనే భరోసా కల్పిస్తూ గత వారం రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా పెద్ద ఎత్తున 99 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించటం జరిగిందని, దాదాపుగా 1800 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని,1000 మందికి పైగా రెండవ దశకు అర్హత సాధించారని తెలిపారు. భవిష్యత్తులో ఎటువంటి సందర్భంలోనైనా మీకు అండగా మీ అన్న సత్యకుమార్ యాదవ్ ఉన్నాడనే విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్, జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, బిజెపి నాయకులు అంబటి సతీష్, జింకా చంద్రశేఖర్, సాకె ఓబులేష్, మంత్రి కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు

## ఇంటిల్లిపాది సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్ష



### జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు పురస్కరిం చుకుని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇంటిల్లిపాది సంతోషంగా సంక్రాంతి పండుగను నిర్వహించు కోవాలని ఆకాంక్షించారు. చట్ట వ్యతిరేక కార్యకలా పాల జోలికెళ్ల కుండా భోగి, మకర సంక్రాంతి, కనుమలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

### జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో

## శ్రీ నందీశ్వరునికి అభిషేకం, మహిళలకు ముగ్గుల పోటీలు




**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కనుమ 15న ఉదయం శ్రీ నందీశ్వర స్వామికి క్షీరము, సుగంధ ద్రవములతో అత్యంత వైభవంగా అభిషేకం నిర్వహించి వివిధ రకాల ఫలము, పుష్పాలతో అలంకరణ తో మహా మంగళహారతి జరుపుతున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ జరుగునట్లు తెలిపారు.

### మహిళలకు ముగ్గుల పోటీలు

అలాగే జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉదయం 7 నుండి 9 గం, వరకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీల్లో కేవలం 50 మంది మహిళలకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. కావున ఆసక్తి గల మహిళలు దేవస్థానం నందు ఎటువంటి రుసుము లేకుండా పేర్లు నమోదు చేసుకుని టోకెన్ తీసుకోవాలని తెలిపారు.గెలుపొందిన మహిళలకు మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయునట్లు కమిటీ సభ్యులు చంద్రమోహన్ తెలిపారు.కావున పట్టణ మహిళలు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# తుల్జా భవాని

## భక్తుల కొంగు బంగారం





### తిప్పేపల్లి తండాలో రేపటి నుంచి అమ్మవారి ఉత్సవాలు

### సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయం

### రెండు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనున్న ప్రత్యేక కార్యక్రమాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ఓబుళదేవర చెరువు మండలం తిప్పేపల్లి తండాలో వెలసిన గ్రామ దేవత తుల్జా భవాని అమ్మవారు ఉత్సవాలకు ముస్తాబయ్యారు. ఈ నెల 13, 14 తేదీల్లో అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. తొలి రోజు(సోమవారం) సాయంత్రం అమ్మవారిని ఊరేగించనున్నారు. మరుసటి రోజు(మంగళవారం) అమ్మవారిని ప్రత్యేకంగా అలకంరించి విశేష పూజలు నిర్వహించనున్నటు ఆలయ వ్యవస్థాపకులు, అనంతపురంలో ఎముకల డాక్టర్‌గా పని చేస్తున్న డాక్టర్ మూడే ఆనంద్ బాబు నాయక్, డాక్టర్ ఆశాలత శనివారం తెలిపారు.

### అమ్మవారి చల్లని దీవెనలతో రూపుదిద్దుకున్న ఆలయం

తిప్పేపల్లి తండాలో ఆలయం ఉండేది కాదు. మూడే లక్ష్మన్న నాయక్, ఆయన భార్య మూడే కేసిలమ్మ అనే పేద రైతు దంపతులు ఒక పూరి గుడిసెలో చిన్న బొమ్మ, గొడుగు పెట్టుకొని కొలుస్తూ వచ్చారు. అయితే అమ్మవారికి గుడి కట్టాలన్న వారి సంకల్పం నెరవేరలేదు. అయితే తన మనవుడైన డాక్టర్ ఆనంద్ బాబు నాయక్ కు పెళ్ళై తొమ్మిదేళ్లు అయినా పిల్లలు కలగలేదు. దీంతో తన తాత చివరి కోరిక తీరిస్తే పిల్లలు పుడతారని ఆలోచించిన బాబు నాయక్, ఆయన భార్య డాక్టర్ ఆశాలతకు లేకలేక ఆడిపిల్ల పుట్టడంతో వారి ఆనందానికి అవధుల్లేవ్. ఇదే విషయాన్ని వారు తండా వాసులతో పంచుకున్నారు. వారందరి సహకారంతో 2017లో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 2021 ఏప్రిల్ 28నబొమ్మ ఉన్న ప్రదేశంలోనే ఆలయ నిర్మాణం పూర్తి చేశారు. అదే నెల 29,30 తేదీల్లో అమ్మవారి విగ్రహాన్ని, ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టించారు.

### అమ్మవారికి నిత్యపూజలు

గ్రామస్థులు, బంధువులు, అందరి సహకారంతో తిప్పేపల్లి తండాలో అన్ని హంగులతో నిర్మించిన గ్రామదేవతైన అమ్మవారి ఆలయంలో తుల్జా మాతకు నిత్య పూజలు కొనసాగుతున్నాయి. ప్రతి ఏటా సంక్రాంతి పండగ వేళ.. అమ్మవారి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు.

### మహారాష్ట్ర నుంచి వలస వచ్చి..

మూడే లక్ష్మన్న నాయక్ పూర్వీకులు మహారాష్ట్ర నుంచి వలస వచ్చి తిప్పేపల్లి తండాలో స్థిరపడ్డారు. మహారాష్ట్రలోని తుల్జాపూర్ లో వెలసిన తుల్జా భవాని తమ ఇంటి ఇలావేల్పు కావడంతో ఆమె ప్రతిరూపాన్ని ప్రతిష్టించుకొని ప్రతి రోజూ కొలుస్తూ వస్తున్నారు. అయితే ఇప్పటి వరకు ఆలయం లేకపోవడంతో ఎట్టకేలకు ఆలయం నిర్మించి తమ తాత చివరి కోరిక తీర్చారు.

### నమ్మిన వారి పాలిట ప్రత్యక్షదైవం..తుల్జా భవాని

తుల్జా భవాని అమ్మవారు నమ్మిన వారి పాలిట ప్రత్యక్ష దైవంగా విరాజిల్లుతున్నారు. అమ్మవారిని దర్శించుకుంటే సకల పాపాలు హరించుకుపోవడమే గాక, కోరిన కోర్కెలు నెరవేరుతాయని తండా వాసులు విశ్వసిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు లేని వారికి పిల్లలు పుడతారని గ్రామస్థులు తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు అమ్మవారిని దర్శించుకుని మొక్కుకుంటే కచ్చితంగా స్వస్థత చెకూరుతుందని వెల్లడించారు.

### ఉత్సవాలు విజయవంతం చేయండి

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమ, మంగళవారాల్లో రెండ్రోజుల పాటు నిర్వహించే తుల్జా భవాని ఉత్సవాలకు అందరూ ఆహ్వానితులేనని డాక్టర్ ఆనంద్ బాబు నాయక్ తెలిపారు. తుల్జా భవానిని దర్శించుకొని అమ్మవారి అనుగ్రహం పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

## న్యాయవాది శేషాద్రి...

# కథ సుఖాంతమేనా!?



- ఈ సంక్రాంతికి బార్ అసోసియేషన్, పోలీసులు కలివిడి సందడి
- తూచ్ మన్న ఉద్యమం
- వెలుగు చూడని స్టేషన్ సీసీ కెమెరాలు, డీఎస్పీ విచారణ గోవిందా, అల్లంత దూరంలో పీఎం రిపోర్ట్



న్యాయవాది బీవీ.శేషాద్రి ఫైల్ ఫోటో

**అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్:** పాపం ఆ శేషాద్రి మంచోడే ఇకలేడు అంటూ విభిన్న ప్రతిభావంతుడైన ఆ న్యాయవాది తరపున దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆయన కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని అనంతపురం బార్ అసోసియేషన్ నాయకులు ఎడతెరిపి లేకుండా వారం రోజుల పాటు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళన ఏ స్థాయికి చేరిందంటే ప్రభుత్వం కచ్చితంగా స్పందిస్తుంది, పోలీసు ఉన్నతాధికారులు కచ్చితంగా చర్యలు తీసుకుంటారు అనేంత స్థాయికి ఉవ్వెత్తున ఉద్యమంలో ఎగిసింది. అయితే ఆలు లేదు శూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుగా న్యాయవాది బివి. శేషాద్రి మరణం మిస్టరీ కథ సుఖాంతమైనట్లుగానే కనిపిస్తుంది. అనంతపురం బార్ అసోసియేషన్ నాయకులు ఉద్యమంలో చేసిన ప్రధాన డిమాండ్స్ బయటకు రాకుండానే ( పోలీస్ స్టేషన్ సీసీ కెమెరాలు, డీఎస్పీ విచారణ, పీఎం రిపోర్ట్ ) ఈ సంక్రాంతికి బార్ అసోసియేషన్ నాయకులు, సంబంధిత పోలీస్ అధికారులు కలివిడిగా సంబరాలు చేసుకోబోతున్నారని సమాచారం. ఇదే నిజమైతే ఉద్యమం చేసిన న్యాయవాదులు గెలిచారా? తాము ఎప్పుడూ కరెక్టే అని చెప్పుకుంటున్న ( పోలీస్ స్టేషన్ సీసీ కెమెరాలు బయట పెట్టకుండా ) పోలీసులే గెలిచారా? అన్నది రాష్ట్ర వ్యాప్తంగా కాదు దేశవ్యాప్తంగా ఎత్తి చూపిన ఆ మీడియా వాళ్లే ప్రశ్నించాల్సి ఉంది. ఎవరి సమయం వృధా అయ్యింది ఎవరు సంబరాలు చేసుకుంటున్నారు అన్నది. ఏది ఏమైనా ఇక్కడ అంతా మంచోళ్ళు అయిపోతే ఉద్యమానికి మద్దతుగా నిలిచిన ఆ పార్టీల పరిస్థితి ఏంటి, భవిష్యత్తులో బివి. శేషాద్రి విషయం మళ్ళీ తెరపైకి వస్తుందా అన్నది తెలియాల్సి ఉంది. న్యాయవాది మరణం మిస్టరీలో అసలు ఏం జరిగింది, ప్రధాన సాక్షులైన ( ఐ విట్నెస్ ) ఆ ఇద్దరు యువ న్యాయవాదులను ఎందుకు పరిగణలోకి తీసుకోలేదు, సిఐ గది నుండి అపస్మారక స్థితిలో ఆటోలో ఎక్కించామని, తమకు ఏ పోలీస్ సిబ్బంది సహాయం చేయలేదని చెప్పిన ఆ న్యాయవాది దాము ఎక్కడున్నాడు? ఉద్యమాన్ని మొత్తానికే ఊసురుమనిపించిన ఆ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అప్పుడు ఉద్యమంపై మరో రకమైన వ్యాఖ్యలు చేశారని తెలిసింది, దీనికి అనంతపురం బార్ అసోసియేషన్ నాయకులు ఏమని స్పందిస్తారు అన్న ఎన్నో అనుమానాలకు తావిచ్చేలా ఉన్న న్యాయవాది శేషాద్రి మరణంలోని మిస్టరీ కి సంబంధించిన మరిన్ని విషయాలనుమేజర్ న్యూస్ మరో కథనంతో పాఠకుల ముందుకు వస్తుందని తెలియజేస్తున్నాము.







అప్పటి ఉద్యమ ఆందోళన చిత్రాలు

## టిడిపి జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో శాశ్వత సభ్యత్వాలు..

### – బల్లా సురేష్ బల్ల పల్లవి దంపతులకు అందజేత..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బల్లా సురేష్, బల్లా పల్లవి దంపతులు ఆదివారం తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాలను నమోదు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సరిపుటీ రమణ, రాష్ట్ర డైరెక్టర్ కురుబ నారాయణ స్వామి, రాష్ట్ర బెస్త సాధికార సభ్యులు మెకా షణ్ముఖ, లక్ష్మీ నాయుడమ్మ, పూల బాషా, శిరసాల రాంబాబు, కొండాపురం పవన్ చౌదరి, బండి అనిల్ కుమార్, ఎన్.బి.కె నారాయణస్వామి, రాయల్ లోకేష్, ఈటీ దినకర్, తదితరులు పాల్గొన్నారు.

## స్పటిక లింగేశ్వర దేవాలయంలో అన్నదానం

### – శివ మాలధారుల ఆకలి తీర్చడం మహద్భాగ్యం... కనుమ ప్రభాకర్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: అన్ని దానాలలో అన్నదానం ఎంతో ప్రశస్తమైనది. అన్నార్తుల ఆకలి తీర్చడం, ముఖ్యంగా ఉత్తరాయణ పుణ్య కాలంలో శివమాల ధారులకు అన్నదానం చేయడం గొప్ప వరంగా భావిస్తున్నా నని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం సత్య సాయి జిల్లా అధ్యక్షులు కనుమ ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక స్పటిక లింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శివ మాలధారులకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సుమారు 150 మంది శివ మాల దారులకు దేవాలయ అభివృద్ధి కమిటీ సూచనల మేరకు అన్నదానం నిర్వహించినట్లు ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 150 మంది శివ మాల దారులకు ప్రభాకర్, అతని భార్య నాగవేణి, కుమార్తెలు దీక్షిత, యజ్ఞశ్రీ కుటుంబ సభ్యులు స్వయంగా భోజనాలు వడ్డించారు. అన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగడానికి దాతలు సాయం అందించాలని కమిటీ సభ్యులు సుదర్శన్ కోరారు.

## నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నిక ఏకగ్రీవం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నాలుగవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట చెన్నప్ప పర్యవేక్షణలో జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటరమణ అధ్యక్షతన ఆదివారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన నగర శాఖ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. నగర అధ్యక్షులుగా కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా ఫక్రుల్లాఖాన్, కిరణ్, కార్యదర్శిగా జాఫర్ వలి, సంయుక్త కార్యదర్శిగా మదర్ సాబ్, బి ఈశ్వరయ్య, కోశాధికారిగా బివి రమణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఇన్స్పైర్ రాయల్ ఎక్సెలెన్సీ స్వామి వివేకానంద అవార్డు అందుకున్న విజయ సాయికుమార్




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : లిస్వామి వివేకానంద 162 వ జన్మదిన పురస్కరించుకొని ఫాన్ ఇండియన్ సోషల్ కల్చరల్ అసోసియేషన్ వారు మైసూరు నగరంలో మాయాస్ కింగ్ కోర్టు కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాయి అధ్యక్షుడు విజయ సాయికుమార్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి మైసూర్ మహారాజా ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు శ్రీ ఎద్వీర్ కృష్ణ దత్త చామరాజు వడియార్ రావాల్సి ఉండగా కొన్ని వ్యక్తిగత కారణాల వలన వారు లేకపోవడంతో అవార్డును అమెరికన్ యూనివర్సిటీ ఛాన్సర్ ప్రొఫెసర్ డాక్టర్ మధుకిషన్ చైర్మన్ డిప్లమాటిక్ మిషన్ యూఎస్ఏ ,ప్రముఖుల చేతుల ఈ అవార్డును అందుకున్నారు.

## ఆకతాయిల చేష్టలతో డ్రిప్పు పరికరాలు ధ్వంసం

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కొత్తచెరువు మండల పరిధిలోని బైరాపురం గ్రామంలో ఆకతాయిలు చేష్టల వలన పొలంలోని గడ్డికి నిప్పు పెట్టడంతో పక్కనే ఉన్న పొలాల్లో మంటలు వ్యాపించి డ్రిప్పు పరికరాలు, స్పింకర్ల పైపులు అగ్నికి ఆహుతి అయ్యాయి. బైరాపురం గ్రామానికి చెందిన సింగిరి బ్రహ్మానంద రెడ్డి పొలంలో మూడు ఎకరాల్లో వేసిన డ్రిప్పు పైపులు, 40 పీ ఈ సీ పైపులు కాలి బూడిదయ్యాయి. అగ్ని కీలకలు వ్యాపిస్తున్న తరుణంలో రైతుల గ్రహించి పక్కనే ఉన్న మామిడి తోటకు మంటలు వ్యాపించకుండా రైతులు కాపాడుకున్నారు. ఆకతాయి చేష్టల వలన తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు, కావున ప్రభుత్వ ఆదుకోవాలని వారు కోరారు.



# జగన్ నిర్వాకం వల్లే ఏపీకి ఆర్థిక కష్టాలు

### – చంద్రబాబు పరిపాలన అనుభవజ్ఞుడు కాబట్టే ఆర్థికాభివృద్ధిలో ఏపి ముందడుగు

### – మినీ గోకులాలు ప్రారంభోత్సవంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్ ఆర్టిక లోటు ఏర్పడిందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండకమర్లలో మహిళా రైతులు సి.శ్రీదేవి, బి.శ్రీదేవి, మహమ్మదాబాద్ క్రాస్ లో బైరిశెట్టి నిర్మించిన మినీ గోకులాలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో జగన్ నిర్వాకం కారణంగా ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో అనుభవజ్ఞుడు కాబట్టే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 మాసాల్లోనే అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో అమలవుతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం లో పేదలు సంతోషంగా ఉన్నారంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే కారణం అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని పేర్కొన్నారు. ఏపీ ఆర్టిక లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అభివృద్ధిలో ఒకొక్క అడుగు ముందుకు పడుతోందని గుర్తు చేశారు. ఈ ఐదేళ్లలో ఏపీ పారిశ్రామిక రంగంలో అభివృద్ధి దిశగా అడుగులు పడనున్నట్లు తెలిపారు. అనంతరం పెద్ద గుట్లపల్లి లో మోపురెడ్డి నిర్వహించిన విందు కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హాజరయ్యారు. పెద్ద గుట్లపల్లి లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సోదరుడు పల్లె చంద్రశేఖర్ రెడ్డి వివాహం చేసుకున్న ఎద్దుల బయప రెడ్డి, అశ్వర్త రెడ్డి ఇంటికి వెళ్ళారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సోదరుడు పల్లె చంద్రశేఖర్ రెడ్డి సతీమణి విమలమ్మ స్వంత గ్రామం ఇది. అక్కడి నుంచి నల్లగుంట్ల పల్లి లో టిడిపి కార్యకర్త 11 రోజుల దిన కర్మ కార్యక్రమాలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లు హాజరయ్యారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్, మండల కన్వీనర్ జయ చంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, పీట్లా సుధాకర్ , తుమ్మల మహబూబ్ బాషా , నిజాం ,లక్ష్మీనారాయణ రెడ్డి , జౌలి బాబా, వెంకట రంగారెడ్డి, శివారెడ్డి ,జాకీర్ ,మేకల ఈశ్వర్, రంగారెడ్డి , పూల శివ ,రామంజి, సురేష్ , బ్రహ్మానంద రెడ్డి, బాబు రెడ్డి , బయప రెడ్డి, టీడిపి , బిజెపి, జన సేన నాయకులు కార్య కర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముందే పక్కా దోపిడీ..!

### – త్రాసుపై సంచులు వేసి బియ్యం తూకాలు – లబోదిబోమంటున్న చౌకధాన్యపు లబ్ధిదారులు

### – అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న వార్డుల ప్రజలు



కదిరిటౌన్, మేజర్న్యూస్ : లబ్దిదారులు చూస్తుండగానే ఎలాక్ట్రానిక్ త్రాస్పై సంచులు వేసి బియ్యంను తూకం వేస్తూ ప్రజల ముందే పక్కా దోపిడీకి పాల్పడుతున్నాడు ఎంయూడీ ఆపరేటర్. ప్రతి నెలా ఇలానే దోచుకొంటున్నారని, ప్రభుత్వం చౌకధాన్యపు డిపోలకు సరఫరా చేసే ప్రతి వస్తువులోనూ దోపిడీనే కొనసాగుతోందని పలువురు లబ్దిదారులు వాపోతున్నారు. ఆదివారం పట్టణంలోని 27,28,33 వార్డులలో ఎంయూడీ వాహనం ద్వారా సదరు వ్యక్తి బియ్యం, సరుకులు ఇవ్వడం జరిగింది. అయితే లబ్దిదారులు చూస్తుండగానే ఎలక్ట్రానిక్ త్రాస్పై రెండు సంచులు వేసి, తూకం వేస్తున్నారని, ప్రతి కార్డుదారుడికి రెండు కిలోలు బియ్యం తక్కువగా లబ్దిదారులు వాపోయారు. పక్కాగా దోచుకొంటున్న రెవెన్యూ, పౌరసరఫరా శాఖ అధికారులు పట్టించుకోలేదని వార్డులు వాసులు వాపోతున్నారు. నెలా నెలా ఇలాగే తూకాలు వేస్తూ దోచుకొంటున్నారని, కొందరు డీలర్లు అయితే వారి చౌకధాన్యపు డిపోల్లో డబ్బాలు పెట్టి వారు దోచుకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దోపిడీని అరికట్టేవారు కరవయ్యారని మండి పడ్డారు. ఆర్డీఓ, జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని, వారిపై చర్యలు తీసుకొని, వచ్చే నెలా నుండి అయినా తమకు సక్రమంగా బియ్యం, రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## యువతరానికి స్ఫూర్తి స్వామి వివేకానంద

### – ఎస్వి కళాశాల వైస్ చైర్మన్ సి చక్రధర్ రెడ్డి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని స్థానిక యస్వీ డిగ్రీ,పిజి కళాశాల జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వివేకా నంద 162వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి హాజరై స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన స్వామి వివేకానందను నేటి యువ తరం స్ఫూర్తిగా తీసుకోవాలని , వివేకానందుని బోధనలు యువతకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని, ఆయన రచనలు సమాజంలో ఎందరిలో నో స్ఫూర్తి నింపాయన్నానీ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎవి.ప్రసాద్ మాట్లాడుతూ వివేకానందుని మార్గంలో యువత నడవాలని సూచించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యర్థులకు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్య క్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు, ఏవో.శ్రీనాథ్,జాతీయ సేవ పథకం అధికారులు జి.ఆనంద్ బాబు,యస్.పురుషోత్తం,ఇతర అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు..

### – ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శింగనమల నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో, భోగభాగ్యాలతో, సిరి సంపదలతో తులతూగుతూ ఉండాలని, భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలన్నారు. ప్రజలంతా భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలన్నారు. ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలని ఎమ్మెల్యే తెలియజేశారు.

# ఉద్యోగ భద్రత కల్పిస్తాం..

**-బీసీ సంక్షేమ శాఖమంత్రి సవితమ్మ**
**-బీసీ గురుకులాల అతిథి ఉపాధ్యాయులు**



**అనంతపురం, మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల అతిథి ఉపాధ్యాయులందరికీ ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేస్తామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తెలిపారు. ఆదివారం పెనుగొండలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న అతిథి ఉపాధ్యాయులు అందరూ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మ ను స్వగృహంలో కలిశారు. ఉపాధ్యాయులు రాష్ట్ర నలుమూల నుండి విచ్చేసి గౌరవ శ్రీమతి సవితమ్మ కు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల అతిథి ఉపాధ్యాయుల రాష్ట్ర అధ్యక్షుడు తెనాలి బాబురావు మాట్లాడుతూ గత ఐదు మరియు 10 సంవత్సరాలుగా సర్వీస్ చేస్తున్న అతిథి ఉపాధ్యాయులైన మమ్మల్ని జీవో నెంబర్ 23 మరియు జీవన్ నెంబర్ 28 ప్రకారం 65 కొత్త పాఠశాలల్లో కాంట్రాక్ట్ పోస్టులను సర్వీస్ లో ఉన్న మాకు రోస్టర్ పరంగా ఉద్యోగ భద్రత కల్పించమని శ్రీయుత శ్రీమతి ఎస్. సవితమ్మ కు వినతి పత్రం అందజేశారు. దానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మీకు తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పి హామీ ఇచ్చారు అని వారు తెలిపారు. మా విన్నపాన్ని సానుకూలంగా స్పందించినందుకు మంత్రి గారికి అతిథి ఉపాధ్యాయ్నులు అందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.రవిచంద్ర యాదవ్ మరియు తోటకూరి ప్రసాద్, అలంక నరసింహులు, మురళీమోహన్ రెడ్డి,గౌహర్జాన్ పఠాన్,అనిత కుమారి, చంద్రకళ,సరిత , హేమలత నాగజ్యోతి, అరుణ, తేజస్విని, జిత్తా నాయక్, ఓబులేసు,మల్లికార్జున, అంజన్,అనేకమంది రాష్ట్రం నలుమూలల నుండి దాదాపు 300 మంది విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# అధ్యాపకునికి సన్మానించిన పూర్వ విద్యార్థులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని దాసరి వెంకటేశులు (చిట్టి) గెస్ట్ హౌస్ ప్రాంగణంలో1976-78 సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సభలో, ఆనాటి ఆంగ్లం అధ్యాపకులు ఎం.సాయినాథ్ ను 30 మంది పూర్వ విద్యార్థులు కలిసి గురువుగారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ధర్మవరానికి సతి సమేతంగా వచ్చిన ధర్మవరంలో నిర్వహిస్తున్న ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా రావడం జరిగిందని పూర్వ విద్యార్థులు తెలిపారు. తల్లం నారాయణమూర్తి తక్కువ సమయంలో 30 మంది పూర్వ విద్యార్థులను కలపడం జరిగిందని తెలిపారు. తదుపరి పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఉద్వేగానికి లోనయ్యారు. గురువును సత్కరించిన తర్వాత పూర్వ విద్యార్థులందరూ కూడా ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా గురువు సాయినాథ దంపతులు మిక్కిలి ఆనందముతో భావోద్వేగానికి గురయ్యారు. ఈ వయసులో నాకు నా విద్యార్థులు సన్మానం చేయడం జీవితంలో మరుపు రానిదని వారు తెలిపారు. తదుపురి ఆనందంగా గురువుకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో దాసరి చిట్టిని ,తెల్లం నారాయణమూర్తిని తోటి విద్యార్థులు గురు దంపతులు అభినందించారు.

# చేయి చేయి కలుపుదాం.. మిత్రులకు బాసటగా నిలుద్దాం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అన్న చందంగా చేయి చేయి కలుపుతూ మిత్రులకు ఒకరికొకరు బాసటగా నిలుస్తూ ఆర్థికంగా విద్యాపరంగా వైద్య పరంగా పరస్పర మిత్రుల సహాయ సహకారాలతో మెరుగైన మిత్ర బృందాన్ని ఏర్పాటు చేసుకుందామంటూ 1995-96 టెన్త్ క్లాస్ బ్యాచ్ ఆదివారం రొద్దం మండలం రుద్ర పాదాల స్వామి ఆలయ సమీప ప్రాంతంలో పూర్వ విద్యార్థుల స్నేహ బృందం కలిసి తీర్మానించుకోవడం జరిగింది పదవ తరగతి పూర్తి చేసుకుని 29 సంవత్సరాలు తరువాత స్నేహితులంతా ఒకచోట సమావేశమై ఒకరికొకరు తమ కష్టసుఖాలను తెలుసుకొని మిత్రబృందం ఎన్నటికీ చెరప రానదని ఈ మిత్ర బృందం ఒకే వేదికపై కలవడం కొనసాగుతూనే ఉందని ఉదయం నుండి సాయంత్రం వరకు మాటా మంతి, పాట, పద్యం, ఆటపాట, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకోవడం ఆనందోత్సవాలను ఆహ్లాదకరంగా జరుపుకోవడం ఎంతో సంతోషదాయకాన్ని ఇచ్చిందని స్నేహితులు అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఇదే తరహాలో మిత్రులందరి ఐక్యతతో పేద ధనిక అనే తేడా లేకుండా పేద మిత్రులను చేయి చేయి కలిపి ఆదుకుందామని మన మిత్ర బృందాల కుటుంబాలలో భాగస్వాములై ఆర్థిక స్థితిగతులను విద్య వైద్య పరంగా అండదండలందిస్తూ బాసటగా నిలుద్దామని ఏకాభిప్రాయ తీర్మానాలను చేసుకోవడం జరిగింది. మూడు లేదా ఐదు సంవత్సరాలకు ఒక్కసారైనా స్నేహితులంతా కలుస్తూ మిత్రుల కుటుంబాల అందరిని ఐక్యం చేసుకొని ఒక కుటుంబం లాగా ఒక్కరోజు గడపడం ఆనందోత్సవాలను కష్టసుఖాలను మంచి మర్యాదలను సుఖశాంతులను కలుసుకుని ఒకరికొకరు పంచుకొంటూ భగవంతుడు కల్పించిన గొప్ప మిత్ర బృందాన్ని తరతరాలు గుర్తుండిపోయేలా కలిసిమెలిసి ఉండాలని ఆశా భావాలన్న వ్యక్తపరిచారు భోజనాల అనంతరం అంతాక్షరి, కోకో, ఆటపాటలతో అందరి హృదయాల్లో నిలిచిపోయారు. ఈ సందర్భంగా రామాంజనేయులు, గోకుల్, మహేష్, నాగరాజు రెడ్డి, రమేష్, సి రామాంజనేయులు, నారాయణ, నారాయణరెడ్డి, రామ్మోహన్, బాలాజీ, దేవరాజ్, నాగరాజ్, రేవన, దయాబ్, రఫిక్, వరద రమణ, మల్లి, నారాయణ, శ్రీధర్, రమేష్ రెడ్డి, మల్లికార్జున, నాగభూషణ్ రవి, మోహన్, కొండయ్, రాధా, దీప్తి, సనం, రామాంజనేయమ్మ, సుబ్బరింతాజ్, తిమ్మప్ప, యాస్మిన్, బేగంజీ, రామాంజనేయులు, మహబూబ్ బాషా, విఆర్ఓ రామంజి, కదిరప్ప తదితర మిత్ర బృంద కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు సంక్రాంతి పండుగ సాంస్కృతిక కార్యక్రమాలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నేడు పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సాంప్రదాయ సంక్రాంతి పండుగ సాంస్కృతిక సంబరాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను ఆకట్టుకునే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు హరిదాసు గంగిరెద్దులు, మహిళలకు ముగ్గుల పోటీలు, పురుషులకు కబాడీ, కోడిపందేలు గాలిపటాలు ఎగరవేయడం తాడు లాగటం, ఎద్దుల పోటీలు వంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందని, కావున పెనుకొండ నియోజకవర్గంలోని పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి, పరిగి, గోరంట్ల ఐదు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసే నాయకులు కార్యకర్తలు పురుషులు పంచెకట్టులో, మహిళలు చీరలు ధరించి హిందూ సాంప్రదాయ పద్ధతిలో రావాలని కోరారు. పండుగను మన అందరి బాధ్యతగా ఈ కార్యక్రమాలను విజయవంతం చేసుకుని మర్చిపోలేని విధంగా గుర్తుండిపోయే విధంగా జరుపుకుందాం అని పిలుపునిచ్చారు.

# ప్రజల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉంది

**-సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీలో మంత్రి సత్య కుమార్ యాదవ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రజల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రులు సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదివారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (ఎంఆర్ఎఫ్) ద్వారా 6 మంది బాధితులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం వివిధ రకాల సహాయ కార్యక్రమాలను ప్రవేశపెట్టి, అనారోగ్య బాధితులకు సహాయం అందించేందుకు ఎప్పుడూ కృషి చేస్తుందన్నారు. "ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకొని, ఆపత్కాలంలో వారికి మద్దతుగా నిలవడానికి నిరంతరం సంకల్పబద్ధంగా పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అనారోగ్య బాధితులు సహాయం పొందడంపై ప్రాధాన్యత ఇస్తూ, ఎంఆర్ఎఫ్ ద్వారా ఎంతోమంది ప్రజలకు సాయం అందిస్తున్నాం అని మంత్రి తెలిపారు.

# యోగా కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా వివేకానంద యోగ కేంద్రంలో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆధ్యాత్మిక యోగా కేంద్ర ప్రెసిడెంట్ గుర్రం వేణుగోపాల్, టీచర్ నాగరాజు, యోగ ఆర్గనైజర్ పి.నరసింహులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వివేకానందుడు గొప్ప ధైర్యశాలి ఆత్మవిశ్వాసంతో అన్ని మతాల సారాంశాన్ని గ్రహించి ప్రపంచ దేశాలలో భారత దేశ గొప్పతనాన్ని చాటి చెప్పడం జరిగింది. అందుకే ఆయన పుట్టిన రోజును యువజన దినోత్సవంగా పేర్కొనడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎన్ వి సుబ్బయ్య, నాయుడు, నాగభూషణ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పోతులయ్య, ఫణి కుమార్, మిగతా కమిటీ సభ్యులు హాజరై జయప్రదం చేశారు.

# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**-మంత్రి సత్యకుమార్యాదవ్‌కు విన్నవించిన ఉద్యోగుల సంఘం నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమా ర్యాదవ్ దృష్టికి ఉద్యోగులసంఘంజిల్లా అధ్యక్ష,ప్రదానకార్యదర్శులు బాస్కరెడ్డి, రామాంజినేయులు తీసుకెళ్లారు. ఈ మేర కు బీజేపీ కార్యాలయంలో ఆదివారం వారు మంత్రిని కలిసి పలు సమస్యలను వివరించారు.ప్రదానంగా సచివాలయ ఉద్యోగులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ప్రొబేషన్ డిక్లరేషన్ ఆలస్యంగాచేయడం వల్ల రావాల్సిన బకాయిలు ఇవ్వాలి, జూనియర్ అసిస్టెంట్లకు పేస్కేల్ కల్పించాలని, సచివాలయ ఉద్యోగులకు పదోన్నతి చానల్ క్రియేట్ చేసి తక్షణమే పదోన్నతులు కల్పించాలని, రిక్వెస్ట్ బదిలీలు చేపట్టాలని, బీఎలలగాఆ పనిచేసిన సచివాలయ ఉద్యోగులకు రావాల్సినగౌరవ వేతనం ఇవ్వాలని తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులసంఘం జిల్లా కార్యవర్గసభ్యులు ఆదినారాయణ, మల్లికార్జున, ఉద్యోగసంఘాల నాయకులు సాయిప్రకాశ్, పక్రుద్దీన్, నటరాజ్, హరిప్రసాద్, ఓబులేశు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షుడు శివప్రసాద్‌కు ఘన సన్మానం..



రొళ్ల మేజర్ న్యూస్:జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడి గా బాధ్యతలు చేపట్టిన హనుమంతనహల్లి డాక్టర్ శివప్రసాద్ కు మడకశిర నియోజక వర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆదివారం రోజు ఆయన స్వగృహం నందు మర్యాద పూర్వకంగా ఆయనను కలిసి అభినందనలు తెలిపి శాలువా కప్పి సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులుగా నూర్ మహమ్మద్ నియామకం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రానికి చెందిన పక్కబాయి నూర్ మహమ్మద్ అనంతపురం వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ వైసిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.తనకు పదవి కేటాయించిన వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తన నియమకానికి సహకరించిన వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డికి వైసిపి నాయకులు, కార్యకర్తలందరికీ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వైసిపి తిరిగి అధికారంలోకి రావడానికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ..



అమరాపురం మేజర్ న్యూస్:మండల పరిధిలో గల కె,శివరం గ్రామంలో డాక్టర్ ధనుంజయ్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ఎం హాస్పిటల్ బెంగళూరు వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని అనంతరం ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రజలతో పాటు తను కూడా వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో వైద్య అధికారసిబ్బంది మరియు మండల కన్వీనర్ గణేష్,మాజీ జడ్పిటిసి,నరసింహమూర్తి, రఘురామ్,వీరమల్లప్ప రంగస్వామి, ఆనంద్, కృష్ణ, రమేష్,నరేష్,కుమార్, రవికుమార్,కాంతరాజు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావి వద్ద లక్షకు పైగా సొమ్ము చోరీ

### - ముగ్గురిపై అనుమానం వ్యక్తం చేసిన రైతు పెద్దన్న



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల సమీపంలో తమ వ్యవసాయ తోటలో శనివారం అర్ధరాత్రి దొంగలు పడి సుమారు లక్ష రూపాయలు విలువ చేసే సబ్మెర్సిబుల్ మోటర్, కోళ్లు, ఎలక్ట్రానిక్ కాటా ఎత్తుకొని పోయారంటూ రైతు ఆటో పెద్దన్న ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కేజీబీవీ పాఠశాల సమీపాన గల తన ఎకరం పొలంలో జామ చెట్లు సాగు చేశానని, అక్కడే షెడ్డు నిర్మించుకొని కోళ్ల పెంపకం చేపట్టామన్నారు. శనివారం జామ చెట్లకు నీరు పెట్టి, కోళ్లకు దాన వేసిన అనంతరం రాత్రి 10 గంటల సమయంలో ఇంటికి వెళ్లానని, ఆదివారం తెల్లవారుజామున పొలం వద్దకు వెళ్లగా షెడ్డు తాళాలు పగలగొట్టి అందులోని యాభై కోళ్లు, అదనం గా తెచ్చి ఉంచుకున్న సబ్మెర్సిబుల్ మోటార్ పంపును, ఎలక్ట్రానిక్ కాటాను ఎత్తుకు వెళ్ళినట్లు గుర్తించడం జరిగిందన్నారు. శనివారం మధ్యాహ్నం టి.చర్లోపల్లికి చెందిన ముగ్గురు వ్యక్తులు షెడ్డు వద్దకు వచ్చి కోళ్ల కొనుగోలు చేస్తామంటూ తమతో సంభాషించారని, అనంతరం చుట్టు ప్రక్కల పరిశీలిస్తుండడంతో తాము ప్రశ్నించగా వెళ్లిపోయా రన్నారు. కోళ్ల కోసం వచ్చిన వారే ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు తనకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గుండెపోటుతో మరణించిన నగరానికి చెందిన లారీ డ్రైవర్ నటరాజు కుటుంబానికి ఏఐటీయూ సీ అనుబంధ జిల్లా లారీ డ్రైవర్స్ క్లీనర్స్ యూనియన్ అండగా నిలిచింది. ఆదివారం నగరంలోని తపోవనం లో ఉన్న జిల్లా లారీ డ్రైవర్స్ క్లీనర్స్ యూనియన్ కార్యాలయంలో కాలంలో నటరాజు కుమారుడు భరత్ సాయి కి రు.30వేలు చెక్కును ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జే రాజారెడ్డి, జిల్లా లారీ డ్రైవర్స్, క్లీనర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.నారాయణస్వామి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఎన్నో సంవత్సరాల నుండి ప్రమోద్ శాతం మరణించిన లారీ డ్రైవర్స్ కానీ క్లీనర్స్ , ఏఐటియుసి గా అన్ని విధాలు అండదండలుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వి కృష్ణుడు, నగర అధ్యక్షులు జి చిరంజీవి, లారీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ట్రెజరర్ సైఫ్ లఖన్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# గో సంరక్షణ కేంద్రాలతో పాడి రైతులకు ప్రయోజనం

### - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** గో సంరక్షణ కేంద్రాలతో పాడి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నల్లమాడ మండలం పాత బత్తలపల్లి పంచాయతీలోని రైతులు మల్లికార్జున, రామకృష్ణ నిర్మించుకున్న మినీ గోకులాలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 12,500 మినీ గోకులాలు మంజూరయ్యాయని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 300 మినీ గోకులాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. జగన్ హయాంలో గ్రామాలు పూర్తిగా నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు. ఎద్దుల వాండ్ల పల్లి కి చెందిన రైతులు శంకరమ్మ ,రామ సుబ్బారెడ్డి కి చెందిన గోకులం షెడ్డు ను ప్రారంభించారు. పాత బత్తలపల్లి, ఎద్దుల వాండ్ల పల్లి గ్రామాల్లో అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి



తీసుకుంటున్న టిడిపి కార్యకర్తలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, ఏపీవో రఘునాథ్ రెడ్డి , ఉపాధి హామీ సిబ్బంది, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆది నారాయణ, మండల నాయకులు మండల కన్వీనర్ మైలే శంకర్ , రమణారెడ్డి, చంద్రశేఖర్, సలాం ఖాన్, రాజారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీరాములు , చంద్ర, కేశవ నాయక్, అరవింద్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆనంద రంగారెడ్డి, రామిరెడ్డిలకు ఘన సన్మానం





మడకశిర, మేజర్ న్యూస్ : : ఇటీవలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ మండల కమిటీలను చేపట్టింది.ఇందులో భాగంగానే సిద్దగిరి గ్రామానికి చెందిన ఆనంద రంగారెడ్డిని సత్యసాయి జిల్లా వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధిగా, చందకచర్ల గ్రామానికి చెందిన రామిరెడ్డిని మండల కన్వీనర్ గా నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇరువురి నాయకుల నివాసాలలో ఆనంద రంగారెడ్డిని,రామిరెడ్డిని పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆనంద రంగారెడ్డి గతంలో ఎడిసిసి బ్యాంక్ ఉపాధ్యక్షులుగా మూడు పర్యాయాలు సింగిల్ విండో అధ్యక్షులుగా పనిచేశారు. రామిరెడ్డి విషయానికి వస్తే గతంలో సర్పంచ్ గా,సింగిల్ విండో అధ్యక్షులుగా ఇప్పుడు వరసగా మూడవసారి మడకశిర మండల కన్వీనర్ గా ఎన్నికయ్యారు.వీరి ఎన్నిక పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.తమపై నమ్మకం ఉంచి మాకు ఈ పదవులు కట్టబెట్టిన పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి, మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్పకు కృతజ్ఞతలు తెలిపి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షులు నారాయణస్వామి,కే పి దివాకర్, నరసింహప్ప, మల్లేషప్ప, ఎంపీటీసీ గోపాల్ నాయక్,నాగరాజు,హరి ప్రసాద్, శేషాద్రి,మహర్షి రవి,శ్రీనివాసులు, గిరీష్,ధనుంజయ్, బాలు, విజయ్ కుమార్, తిమ్మరాయుడు, కాలే నాయక్,తిప్పన్న,శశిధర్,సుల్తాన్ పాల్గొన్నారు.

# దొడగట్టలో గొర్రెల షెడ్డు ప్రారంభోత్సవం

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని దొడగట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన గొర్రెల షెడ్డు ఆదివారం అట్టసంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచ్ రామాంజనేయులు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామాలలో గోకులం షెడ్డు రావడంతో చిన్న సన్నకారు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా గ్రామాలలో అభివృద్ధి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధి వృద్ధి దేశ అభివృద్ధికి నాంది అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, రైతు సుంకన్న పాల్గొన్నారు.



## 20న అనంతలో ఏక సభ్య కమిషన్ పర్యటనను విజయవంతం చేయండి

### - ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బందారు శంకర్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని ఏక సభ్య కమిషన్ దళితుల నుండి అభిప్రాయాలను, వినతులను స్వీకరించడానికి ఈనెల 20 న అనంతపురము జిల్లాలో పర్యటించనుందని, జిల్లాలోని మాదిగ, ఉప కులాల ఉద్యోగులు, విద్యార్థులు, కార్యకర్తలు తప్పకుండా వినతి పత్రాలతో తరలిరావాలని ఎంఈఎఫ్ జాతీయ నేత బందారు శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎంఈఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బందారు శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంతరావు, జిల్లా కోశాధికారి దేవర పుల్లన్న, నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ హజరయ్యారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య ( ఎంఈఎఫ్




) ను బలోపేతం చేయడంలో భాగంగా ఎంఈఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎగ్గిడి రామన్న, జిల్లా జాయింట్ సెక్రటరీగా నందిగం వీరయ్య, జిల్లా గౌరవ సలహాదారులుగా దాసప్ప గారి కృష్ణమూర్తి, మండల నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శంకర్ తెలిపారు. ఎం ఈ ఎఫ్ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు.

# వచ్చిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

## – జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన మంత్రి

**ధర్మవరం మేజర్ న్యూస్:** జాబ్ మేళా ద్వారా యువతీ యువకులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈనెల 09వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ గారు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో ఈ మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ మెగా జాబ్ మేళాలో దాదాపు 5120 మంది పాల్గొనగా 1668 మందికి 99 కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. మెగా జాబ్ మేళా లో ఎంపిక అయిన యువతీ యువకులకు స్వయంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ తమ కార్యాలయం నందు యువతీ యువకులకు నియామక పత్రాలు అందజేశారు.



మంత్రి మాట్లాడుతూ యువతీ యువకులు వివేకానం దుడిని ఆదర్శంగా తీసుకొని తమ కాళ్లపై తాము నిలబడి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచుకొని, తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరేవరకు ఎంత కష్టమైనా సరే సాధించి, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని తెలియజేశారు. అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గం లో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు కావలసిన, నైపుణ్యాలను వారికి నైపుణ్య శిక్షణ ద్వారా ఇప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ మాట్లాడుతూ జాబ్ మేళా సెలెక్ట్ అయిన వారందరూ కూడా జాబ్లో జాయిన్ అయ్యేవిధంగా చూస్తామని, మరిన్ని జాబ్ మేళాల ద్వారా సత్యసాయి జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు, అదేవిధంగా జాబ్ మేళాలో సెలెక్ట్ కాని వారికి తమ విద్యార్హతను బట్టి మంత్రి సలహాల మేరకు నైపుణ్య శిక్షణ అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాల ఇన్చార్జ్ హరీష్ బాబు, ముదిగుబ్బ మండలం ఎంపీపీ ఆదినారాయణ, జింక చంద్రశేఖర, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు – మంత్రి సవితమ్మ

## – సర్పంచ్‌ల నిధులు దోచిన జగన్ – గోకులాలతో వ్యవసాయానికి చేయూత

గోరంట్ల, మేజర్ న్యూస్ : రాష్ట్రములో నలుదిక్కుల అభివృద్ధి పరుగులు తీస్తావుందని రాష్ట్ర బిసి సంక్షేమ జోళి చేనేత శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. మండలం పరిధిలోని తిప్పారాజుపల్లి గ్రామంలో గోకులం షెడ్‌ను మంత్రి సవితమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోకులాల ఏర్పాటుతో వ్యవసాయానికి సాయంగా ఉంటుందని మంత్రి సవితమ్మ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఎంజిఎన్ ఇజిఎస్ పథకంలో ఒక్కో యూనిట్ విలువ 2లక్షల 30వేల రూపాయలతో మంజూరైన గోకులం షెడ్స్ ను ప్రారంభించామని రైతుల ఆదాయం రెట్టింపు అవ్వాలనేదే గోకులాల పథకం ఉద్దేశం అన్నారు. ప్రధాని మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ మంత్రి లోకేష్‌లు రాష్ట్రానికి నాలుగు పిల్లర్లు గా నిలిచి వారి సహకారం తో రాష్ట్ర లో నాలుదిక్కులు అభిరుద్ది పరుగులు తీస్తావుం



దానారు. రాష్టాన్ని స్వర్ణంధ్రప్రదేశ్ మారుస్తామన్నారు. గత వైకాపా ప్రభుత్వం సర్పంచ్ ల నిధులు దోచుకొందని ప్రభుత్వం స్కాముల్లో రికార్డులు సృష్టిస్తే కూటమి ప్రభుత్వం పల్లె పండుగ, గోకులాలు, పింఛన్ల పెంపు, సకాలంలో జీతాలివ్వడం,అభివృద్ధి పనులతో రికార్డు సాధిస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 13,326 గ్రామసభలు నిర్వహించామని, రూ.4,500 కోట్ల విలువ గల పనులకు అనుమతి తీసుకుని, 23,588గోకులాలు, 3,500 కి.మీ సీసీ రోడ్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 23,588 గోకులం షెడ్స్ 514 కోట్లతో,సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 1,302 గోకులం షెడ్ల కు గాను 29 కోట్ల29 లక్షల రూపాయల అదేవిదంగా పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా209 గోకులం షెడ్లకు గాను 4.68 కోట్ల రూపాయల తోనిర్మిస్తున్నామని తెలిపారు. అనంతరం యర్రాయ్యగారిపల్లి నుండి మేరెడ్డిపల్లి వరకు 1.4 కోట్ల నిర్మించిన బిటి రోడ్డును పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో మండల్ కన్వీనర్ సోమశేఖర్, ఎంపిడివో నరేంద్ర, బాలకృష్ణ చౌదరి, మండల బిజెపి కన్వీనర్ లక్ష్మి నారాయణ, నియోజకవర్గం కన్వీనర్ బొట్టు శీనా, చంద్ర రెడ్డి, జగన్, శంకర్ వెంకట చలం, పచ్చ అశోక్, మాజీ సర్పంచ్ లు నరేష్, నీడిమామిడి, ఉత్తమ రెడ్డి, హరి, అనుమాలు కన్నారెడ్డి, గోపాలరెడ్డి, సుబ్బారెడ్డి, రూషబాదేవుడు, చాంద్‌బాషా, బొబ్బిలి రామ్ మోహన్, లక్ష్మి పతి, విక్రమ్ గౌడ్, ఎపివో వరప్రసాద్, ఉపాధిహామి సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురము మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో, భోగభాగ్యాలతో, సిరి సంపదలతో తులతూగుతూ ఉండాలని, భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలన్నారు. సంక్రాంతి అనగా నూతన క్రాంతి అని, సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారని, ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారన్నారు. సంక్రాంతి పండుగను మొదటి రోజు భోగి మంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పిత్ర దేవతలు, దేవుళ్ల పూజలతో, మూడవ రోజు గో పూజలతో మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుందన్నారు. ప్రజలంతా భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవా లన్నారు. ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ తెలిపారు.

# జంతర్ మంతర్ మాయ!!

## – పైన పోటారం లోన లొటారం – నిర్వహణలో నియమ నిబంధనలకు తిలోదకాలు

## – పండుగ వేళ వసూళ్లే లక్ష్యంగా ఎఫ్ కే ఎగ్జిబిషన్ ఆరంభం – చోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు

**అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్:** మాయలోడు సినిమాలో హీరో రాజేంద్రప్రసాద్ మాయా లేదు మోసం లేదు అంతా కనికట్టు అంటూ కూటికోసం బతుకుతెరువు కోసం ప్రేక్షకులను మెప్పించాడు. అయితే ఈ కథనంలోని జంతర్ మంతర్ మాయా మాయలోడు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా పై పాలకులను సంబంధిత అధికారులను మెప్పిస్తూ పైన పోటారం లోన లొటారం అన్నట్లుగా ఎగ్జిబిషన్ కు నిర్వహణకు పాటించాల్సిన నిబంధనలకు తిలోదకాలు వదిలి ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతూ పండుగ వేళ వసూళ్లే లక్ష్యంగా ఆట మొదలుపెట్టాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఇలాగే ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నగరంలోని ఓ ప్రాంతాల్లో ఎగ్జిబిషన్ నిర్వహించి చిన్నారుల ప్రాణాలు తీశారు. ఈ సంఘటన జరిగి ఏళ్లు గడవక ముందే మళ్లీ అనంతలో అనధికారికంగా ఎగ్జిబిషన్ నిర్వహించడంపై




విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కూడా ఇలాగే పై పైన ఎగ్జిబిషన్లకు మెరుపులు అద్ది, లో లోపల అంతా కలెక్షనే లక్ష్యంగా కమర్షియల్ వ్యాపారం నడిపిస్తున్నారని తెలిసింది. వాహనాలు పార్కింగ్ టికెట్ నుండి మొదలుపెడితే ప్రవేశానికి కూడా టికెట్ నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్నారని తెలిసింది. ఇక లోలోనా ఏ వినోదాన్ని ఆస్వాదించాలన్న అందుకు ఒక్కొక్క దానికి 100 పైనే టికెట్ పెట్టారని సమాచారం. ఇలా మొత్తానికి ఆ ఎగ్జిబిషన్లో జంతర్ మంతర్ మాయగా కలెక్షనే పరమావధిగా ఆట మొదలుపెట్టారని సమాచారం. ఈ ఎగ్జిబిషన్ కు సంబంధించిన మరింత సమాచారాన్ని అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా పాఠకులకు మేజర్ న్యూస్ వివరించే ప్రయత్నం చేస్తుంది.





# యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

## – నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** యువతకు ఆదర్శం స్వామి వివేకానంద అని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం కొనియాడారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి మేయర్ మహమ్మద్ వసీం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ చిన్నతనం నుంచే స్వామి వివేకానంద ఆధ్యాత్మికత వైపు నడిచి యువతను సన్మార్గం వైపు నడిపారన్నారు. స్వామి వివేకానంద బోధనలు పరమత సహనం ప్రాధాన్యతను తెలియజేస్తాయన్నారు. యువశక్తి అణుశక్తి కంటే బలమైనదని యువజన చైతన్యమే లక్ష్యంగా యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని కొనియాడారు. నేటి యువత స్వామి వివేకా నంద సూక్తులను ఆదర్శంగా తీసుకొవాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో కార్పొరేటర్లు, సైపుల్లా బేగ్, ఇషాక్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు, నాయకులు కాకర్ల శీనా పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే సదస్సుకు నా సహకారం ఉంటుంది

**-త్వరలో భారీ స్థాయిలో నిర్వహిద్దాం**
**-మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలో త్వరలో జరిగే ఏపీయూడబ్ల్యూజే విస్తృతస్థాయి సదస్సుకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. ఆదివారం ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చింతకాయల పుల్లయ్య, డి. బాబు ఆధ్వర్యంలో ధర్మవరం ఏపీడబ్ల్యూజే రెవెన్యూ డివిజన్ పాత్రికేయులు భారీ ఎత్తున మంత్రి సత్య కుమార్ ను కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్వయంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరంలో జరిగే ఏపీయూడబ్ల్యూజే విస్తృతస్థాయి సదస్సుపై చర్చించారు. భారీ ఎత్తున తనతోపాటు రాష్ట్ర మంత్రులను ఈ సదస్సుకు రప్పించి వీటి విజయవంతానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన పాత్రికేయులకు హామీ ఇచ్చారు. పాత్రికేయ సమస్యలపై ఆయా మంత్రుల నుంచి స్పష్టమైన హామీలు లభించేలా తమ వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. రెండు మూడు రోజుల్లో ఎప్పుడు సదస్సు ఏర్పాటు చేసేది తానే తెలియజేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా ఏపీడబ్ల్యూజే అతిపెద్ద యూనియన్ గా అవతరించిందంటే పాత్రికేయుల సమస్యల కోసం పోరాటాలు నిరంతరం చేయడం వల్లనే అది సాధ్యమైందన్నారు. అతిపెద్ద యూనియన్ కు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. తమ యూనియన్ సదస్సుకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తున్న మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబుకు పాత్రికేయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జానపాటి మోహన్, జాంపుల అజయ్ చౌదరి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు జీవి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ
# యువజన దినోత్సవం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద 162 జయంతి వేడుకలు సందర్భంగా న్యాయవాది గృహం నందు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది ఎస్ఆర్ ఆంజనేయులు మాట్లాడుతూ స్వామి వివేకాకనంద గురించి రోజులు తరబడి మాట్లాడుకున్న ఆయన కొత్తవ్యక్తిగా కనపడుతాడు, ఇటువంటి వ్యక్తి భూమి మీద పుట్టడమేమిటి అని ఆశ్చర్యపోతున్నారు. నిరాశ నిస్పృహలతో నిండివున్న భారతీయులను మేల్కొల్పడానికి అవతరించిన మహాపురుషుడు స్వామి వివేకనందుడు. భువనేశ్వరిదేవి విశ్వనాధ్ దంపతులకు 12 జనవరి 1863 జన్మించాడు వివేకానందుని అసలు పేరు నరేంద్రనాద్ దత్త అనాటి కాలంలోనే రామకృష్ణపరమహంస శారదాదేవి వద్దకుచేరి వివేకానందుడిగా ప్రపంచ యువతకే ఆదర్శంగా నిలిచాడు. మన దేశం గురించి ఇతర దేశాల్లో ఉన్న దుష్ప్రచారాన్ని రూపుమాపుటకు అమెరికా లోని చికాగో నగరంలో 11సెప్టెంబర్1893 విశ్వమతాల సభలకు భారతదేశం తరుపున హాజరై వివేకానంద స్వామి మాట్లాడుతూ ఓ అమెరికా దేశపు సోదర,సోదరిమణులరా అనగానే విశ్వమత మహాసభ ప్రాంగణం కరాధ్వనుల మధ్య 5నిమిషాలపాటు మారుమోగింది. భారతదేశ ఆచార సంప్రదాయలు సాంస్కృతి గురించి ప్రపంచ దేశాలకు చాటిచెప్పాడు. భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి స్వామి వివేకానంద జీవితం నుండి ప్రేరణ పొంది విప్లవవీరులు పుట్టుకొచ్చారు అల్లూరిసీతారామరాజు, మహాదేవగోవిందా రానడే నానా సాహెబ్ పీష్వా, రాజ్ బిహారిబోస్, చంద్రశేఖర్ ఆజాద్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, రాజ్ గురు, అరవిందఘోష్, చిత్తరాంజన్ దాస్, రవీంద్రనాథ్ ఠాగూర్, భగత్ సింగ్ మరియు మహాత్మాగాంధీ మొదలైనవారు వివేకానంద జీవిత నుండి ప్రేరణ పొంది స్వాతంత్ర్యంకోసం ప్రాణాలు త్యాగం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాదరణ ఎడిటర్ వి. గంగాధర్, టీచర్ మోహన్ రెడ్డి, మనోహర్ నాయుడు, డీలర్ సోమశేఖర్, నాగార్జున, బూదిలి లక్ష్మీపత ఆర్మీ మధుసూదన్ రెడ్డి, విక్రమ్ గౌడ్ మొదలైనవారు పాల్గొన్నారు.

# ఇంటింటికి తాగునీరు ప్రారంభించిన రామ్మూర్తి నాయుడు

**-టిడిపి ప్రభుత్వం హామీలు నెరవేర్చ ప్రభుత్వం...**



**రామగిరి మేజర్ న్యూస్:** టిడిపి ప్రభుత్వం హామీలు నెరవేర్చే ప్రభుత్వం అని మరొకసారి రుజువు అయింది అని మండల టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు పేర్కొన్నారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం లోని కంచి కుంట గ్రామానికి తాగునీటి సమస్య ను నెరవేరుస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు శ్రీమతి పరిటాల సునీతమ్మ ఆదివారం తాగునీటి సమస్య ను పరిష్కరించడం జరిగింది. ఆదివారం రామగిరి మండల టిడిపి నాయకులు కంచుకుంట గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సహకారంతో ఇంటింటికి తాగునీటి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పరంధామ యాదవ్ మరియు హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య , రామగిరి మండలం కన్వీనర్ సుధాకర్, మండల ఉపాధ్యక్షుడుఎస్ఆంజనేయులు , మండలం ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ , రామగిరి తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు , ,టడిపి మండల నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, జై చంద్ర నాయుడు, శివకుమార్, రఘు రాములు, తెలుగు యువత అధ్యక్షుడు గుర్రం శ్రీనివాసులు, రాప్తాడు టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ శ్రీనివాసులు, వ్యవసాయ సంఘ అధ్యక్షుడు పూజారి అక్కులప్ప, కంచుకుంట దుర్గప్ప , గ్రామస్తులు ఈ కార్యక్రమం పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. కంచుకుంట దుర్గప్ప మండల నాయకులకు విందును ఏర్పాటు చేయడం జరిగింది.

## వజ్ర చౌడేశ్వరిదేవి కట్ట ప్రారంభం



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని డీఎల్ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన వజ్ర చౌడేశ్వరిదేవి కట్టను టీడీపీ నాయకులు ఆదివారం ప్రారంబించారు. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ ఆదేశాలమేరకు మ న్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ సహకారంతో టీడీపీపట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, తొగటవీర క్షత్రియ పట్టణ అధ్యక్షుడు గుద్దిటి రాము అమ్మవారి కట్ట ను ప్రారంబించారు. టీడీపీ నాయకులు భీమనేని ప్రసాదానాయుడు, మాధవరెడ్డి, గంగాధర్, బాలం మల్లికార్జున, చెలిమిశివరాం, వాసు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

**-162వ జయంతి వేడుకలలో మంత్రి ఎస్ సవిత**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** యువతకు మార్గ దర్శకులు స్ఫూర్తిదాత స్వామి వివేకానంద స్వామి అని మంత్రి ఎస్ సవిత పేర్కొన్నారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మరియు చేనేత పరిశ్రమల అభివృద్ధి శాఖ మంత్రి సవితమ్మ సమక్షంలో జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ మండల సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, మేదర శ్రీనివాసులు, శంకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వడల చెంద్ర శేఖర్ రెడ్డి, జేకే జగన్ మోహన్, లక్ష్మీ నరసు, బాల కృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సీపీఐ పార్వతమ్మ కాలనీ శాఖ కార్యవర్గ సభ్యుడు మృతి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని పార్వతమ్మ కాలనీ సిపిఐ శాఖ కార్యవర్గ సభ్యుడు ఎం.మోహన్ కుమార్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణ స్వామి ,నగర కార్యదర్శి ఎన్. శ్రీ రాములు మోహన్ కుమార్ ఇంటికి వెళ్లి అతని భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోహన్ కుమార్ నిబద్ధత కలిగిన కార్యకర్త అని , అతని మరణం పార్టీకి లోటని తెలిపారు. మోహన్ కుమార్ కుటుంబానికి పార్టీ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి అల్లీపీరా,నగర కార్యవర్గ సభ్యులు సుందర్రాజు, రామాంజనేయులు ,శాఖ కార్యదర్శి మున్నా తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా యాక్టివిటీ
# సెక్రటరీగా కే రమాదేవి నియామకం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా వైసిపి యాక్టివిటీ సెక్రటరీగా ధర్మవరం పట్టణానికి చెందిన రమాదేవి నియమితులైనట్టు వైసిపి వర్గాలు తెలిపాయి. రమాదేవి 2021 మున్సిపల్ ఎన్నికల్లో ధర్మవరం 30వ వార్డు కౌన్సిలర్ గా ఘన విజయం సాధించారు. తనపై నమ్మకంతో యాక్టివిటీ సెక్రటరీగా నియమించినందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు.

## కోడి పందాలు లాంటి
# కార్యక్రమాలు చేస్తే సహించం..

**రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్**



**రామగిరి మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు రామగిరి మండల వ్యాప్తంగా భోగి, సంక్రాంతి, కనుమ సందర్భంగా ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. అంతేకాకుండా ముఖ్యంగా కోడిపందాలు ఆడడం, జూద క్రీడలు, బెట్టింగ్ లు, పేకాట వంటి ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయకూడదని అలా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని ఎస్ఐ సుధాకర్ యాదవ్ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఎక్కడైనా జరుగుతున్నట్టు గమనిస్తే ప్రజలు డయల్ 100 కి ఫోన్ చేయగలరని మనవి చేస్తున్నానని ఆయన తెలిపారు. అలాగే రామగిరి మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



## సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

### – కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం శ్రీ సత్య సాయి జిల్లా సిపిఎం కార్మిక కర్షక భవనంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్లప్ప మాట్లాడుతూ కెవిపిఎస్ సంఘం 1998 అక్టోబర్ రెండవ తేదీన ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పడడం జరిగిందనీ. ఈ సంఘం ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన అజెండాతో ఏర్పడిందనీ ఈ సంఘం ఒక లక్ష్యంతో ఒక క్రమశిక్షణతో పోరాడి ఈ రాష్ట్రంలో జస్టిస్ పున్నయ్య కమిషన్ అందులో 28 అంశాలు చేర్చారని వాటిలో డప్పు కళాకారుల పెన్షన్ల కోసం పోరాడి న సంఘం ,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కోసం పోరాడి సాధించిందనీ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్సీ కార్పొరేషన్ లో ఎలాంటి పథకాలను అమలు చేయడం లేదనీ కావున వెంటనే దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కావలసిన నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక కమిటీలు ఏర్పాటు దళిత కాలనీలో సమస్యలు గుర్తించి ఆ సమస్యలపై పోరాటాలు చేస్తుందని, సనాతన ధర్మం ప్రకారం శూద్రునికి విద్య లేకుండా చేయాలని సనాతన ధర్మం గురించి పవన్ కళ్యాణ్ కి తెలియకుండానే మాట్లాడడం సమంజసం కాదని దయబెట్టారు. సనాతన ధర్మం గురించి పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలని తెలియజేస్తున్న మీ పార్టీలో దళితులు స్త్రీలు అధికంగా ఉన్నారనీ ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ట అధ్యక్షులు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి రమణ రామాంజనేయులు రామంజప్ప గోపాల్ మల్లయ్య జ్యోతి సరస్వతి గంగమ్మ చంద్రమ్మ సరస్వతి అనితమ్మ రత్నమ్మ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు చేపట్టారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, ఓవర్లోడింగ్ %ు% డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి ఉత్సవాలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వివేకానంద జయంతి ఉత్సవాలు నగరంలోని స్థానిక అశోక్ నగర్ లోని స్వామి వివేకానంద పార్కు లో అత్యంత వైభవంగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివేకానంద యోగా కేంద్ర అధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. గత వారంలో నిర్వహించిన వ్యాసరచన పోటీ , భగవద్గీత పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులు స్వామి వివేకానంద వారి పై ప్రసంగాలు కొనసాగించారు. స్వామి వివేకానందులకు ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించారు.సామూహిక భగవద్గీత పారాయణము గావించారు. స్థానిక మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, మాజీ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, హరిత మొదలగువారు పాల్గొన్నారు. వివేకానంద యోగ కేంద్ర కార్యదర్శి హనుమంత రెడ్డి, కోఆర్డినేటర్ ఈ.న్. మారుతి ప్రసాద్, యోగా కేంద్ర ఇతర కార్యవర్గ సభ్యులు పుల్లయ్య, తారక రామయ్య, గురు రాజారావు, సుధాకర్ మూర్తి, కృష్ణవేణి, సుశీల, కృష్ణ , నవోమి తదితరుల ఆధ్వర్యంలో నేడు యోగ పోటీలు వకృత్వ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ ఎంపిక చేసిన కొంతమంది విద్యార్థిని విద్యార్థులకు వేసవి సెలవులలో విజ్ఞాన యాత్ర ఉచితంగా తీసుకెళ్లడం జరుగుతుందని యోగ కేంద్ర సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తి యోగ అవార్డు తో కాపిడి శ్రీపాల్ రెడ్డి ని వివేకానంద యోగ కేంద్ర తరపున సన్మానించారు.



# మత సామరస్యానికి ప్రతీక బాషావలి షా దర్గా..

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** హిందూ-ముస్లింల ఐక్యతకు చిహ్నం గా అనంతపురం రూరల్ మండలం కొడిమి గ్రామ శివారులో (రాచానపల్లి దర్గా) వెలసివున్న హజరత్ ఖ్వాజా సయ్యద్ షా మొహమ్మద్ ఖాసిం ఖాద్రీ అల్ మారూఫ్ హజరత్ సయ్యద్ బాషా వలి షా చిస్తీఉల్ ఖాద్రీ స్వామివారి దర్గా సకల జనావళికి సహృదయంతో స్వాగతం పలుకుతూ వెల్లి విరిసింది. సర్వ మతాలకు ఆదర్శంగా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది ఈ దర్గా. సుమారు" 750 “”వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ మహనీయుని దర్గా మరుగున పడి ఎలాంటి అభివృద్ధికి నోచుకోని సమయం లో బనగానపల్లె కు చెందిన హజరత్ సయ్యద్ అహ్మద్ బాదుషా ఖాద్రీ స్వామి ఆధ్వర్యంలో బాషా వలి దర్గా అభివృద్ధి చెందింది . ప్రస్తుతం వీరి తనయులు సద్గురు డా. హజరత్ సయ్యద్ హుస్సేన్ బాద్ షా ఖాద్రి స్వామి వారి నేతృత్వంలో ఈ దర్గా ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతున్నది. రాయలసీమ నుండే కాకుండా కర్ణాటక ,తమిళనాడు, మహారాష్ట్ర నుండి భక్తాదులు ఈ దర్గాను సందర్శించి తమ తమ మొక్కుబడులను చెల్లించుకుంటున్నారు. ప్రతి ఏటా హిందూ , ముస్లిం సోదరులు దర్గా గంధం ఉరుసు ఉత్సవాలు సమైక్యంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. దర్గా సమాధిపై ఉన్న వేప చెట్టు ఆకు సర్వరోగ నివారిణిగా భక్తుల్లో విశ్వాసాన్ని నెలకొని ఉన్నది. పూర్వపు రోజుల్లో బాషా వలి షా దైవ స్వరూపుని బోధనలు , మహిమలు ప్రజలకు విశేషంగా ఆకట్టుకుంటున్నదున బాషా వలి మహనీయుడు కరుణిస్తే అన్ని కష్టాలు తీరుతాయనే నమ్మకం ప్రజల్లో కలిగి కులమతాలకు అతీతంగా భక్తాదులు బాషా వలి స్వామిని నేటికీ భక్తి భావంతో కొలుస్తున్నారు . ఇటీవల కాలంలో రాప్తాడు నియోజకవర్గం పరిధిలో ఎన్నో ఏళ్ల ఘన చరిత్ర గలిగిన ఈ దర్గా



అన్ని మతాలవారు విశ్వసిస్తున్నారు. ఈ నెల 14 న మంగళ వారం సాయంత్రం 5 గంటల నుండి గంధము- ఉరుసు ఉత్సవవేడుకలు బనగానపల్లెకు చెందిన సద్గురు డా. హజరత్ సయ్యద్ హుస్సేన్ బాద్ షా ఖాద్రి స్వామి వారి ఆధ్వర్యంలో ప్రజల సహకారాలతో ఘనంగా భక్తి శ్రద్ధలతో గంధం- ఉరుసు మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు హ స న త్ దర్గా కమిటీ ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది. ఈ సందర్భంగా దర్గా ప్రాంతమును అతి సుందరంగా తీర్చిదిద్దే విధంగా పనులు ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా రాచానపల్లి దర్గా గా పేరుగాంచిన హజరత్ సయ్యద్ బాషా వలి దర్గా వద్ద మంగళవారం జరిగే ఈ గంధం ఉరుసు ఉత్సవాల్లో పలు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఫకీర్ల జల్సాలు, తదితర ముస్లిం సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే ప్రపంచశాంతి, సామరస్యాల కొరకు దర్గాలో ప్రత్యేక దువా ప్రార్థనలు, గంధం ఉరుసు సందర్భముగా దర్గా వద్ద అన్నదానం తదితర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఎప్పటివలె జరుగు ఈ దైవ కార్యక్రమం లో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా వివేకానంద జయంతి ఉత్సవాలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : వివేకానంద యోగ కేంద్ర ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఉత్సవాలు స్థానిక అశోక్ నగర్ లోని స్వామి వివేకానంద పార్కు లో అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి వివేకానంద యోగా కేంద్ర అధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన వహించారు. గత వారంలో నిర్వహించిన వ్యాసరచన పోటీ, భగవద్గీత పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు స్వామి వివేకానంద వారి పై ప్రసంగాలు కొనసాగించారు. స్వామి వివేకానందుల వారికి ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగింది.సామూహిక భగవద్గీత పారాయణము గావించారు. స్థానిక మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, మాజీ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీ ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, హరిత తదితరులు పాల్గొన్నారు. వివేకానంద యోగ కేంద్ర కార్యదర్శి హనుమంత రెడ్డి, కోఆర్డినేటర్ ఈ. న్. మారుతి ప్రసాద్, యోగా కేంద్ర ఇతర కార్యవర్గ సభ్యులు పుల్లయ్య, తారక రామయ్య, గురు రాజారావు, సుధాకర్



మూర్తి, కృష్ణవేణి, సుశీల, కృష్ణ , నవోమి తదితరుల ఆధ్వర్యంలో నేడు యోగ పోటీలు వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పెద్ద ఎత్తున పిల్లలు పాల్గొని వివేకానంద జయంతిని విశేషంగా జరుపుకున్నారు. పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ ఎంపిక చేసిన కొంతమంది విద్యార్థిని విద్యార్థులకు వేసవి సెలవులలో విజ్ఞాన యాత్ర ఉచితంగా తీసుకెళ్లడం జరుగుతుందని యోగ కేంద్ర సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా భక్తి యోగ అవార్డు తో కాపిడి శ్రీపాల్ రెడ్డి ని వివేకానంద యోగ కేంద్ర తరపున సన్మానించారు.

## చర్చి స్కూల్ విద్యార్థుల అపూర్వ కలయిక..

### పూర్వఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కారం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక పూర్వ ఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా కేంద్రంలోని చర్చి స్కూల్ లో అలనాటి మధురస్మృతుల కోసం మళ్లీ ఒక రోజు ‘ 1987 సంవత్సరం సుమారు 37 ఏళ్ల కిందట చర్చి స్కూల్లో చదువుకున్న పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమన్ని విద్యార్థులు ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి పూర్వపు ఉపాధ్యాయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమా నిర్వాహకులైన భాస్కర్ పద్మ, అల్లబకాష్, శశిభూషణ్ ప్రకాష్ వేణు శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. ఎప్పుడో 37 ఏళ్ల కిందట చర్చి స్కూల్లో చదువుకొని వివిధ రంగాల్లో స్థిరపడిపోయి ఉన్నా మేమందరు ఒకసారి చదువుకున్న రోజులు పాత జ్ఞాపకాలు నెమరు వేసుకొని పూర్వ విద్యార్థుల కలయికను నిర్వహించాలని అనుకొని ఈరోజు కలవడం జరిగిందని వారు తెలియజేశారు. ముందుగా పూర్వపు ఉపాధ్యాయులందరినీ స్టేజ్ పైకి ఆహ్వానించి వారి దీవెనలు తీసుకుని చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇక్కడ చదువుకున్న విద్యార్థులు దేశ నలుమూలలలో ఉన్నత స్థానంలో స్థిరపడ్డారంటే అది ఉపాధ్యాయుల గొప్పతనం అన్నారు. స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో 1987 విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద విగ్రహానికి నివాళి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని 27 వ డివిజన్ లోని వివేకానంద పార్క్ లో జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహానికి టిడిపి జిల్లా అధికారప్రతినిధి సరిపూటి రమణ ,రాజశేఖర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిధులు గా రాష్ట్ర కార్యదర్సులు బుగ్గయ్య చౌదరి, ఆదినారాయణ, మాజీ కార్పొరేటర్ బల్లా పళ్ళవి, రాష్ట్ర రజక సంఘం డైరెక్టర్ పరమేష్ ,జిల్లా తెలుగుయువత అధికారప్రతినిధి శిరిశాల రాంబాబు, సరిపూటి శ్రీకాంత్, మైనారిటీ నాయకులు జిఎం బాషా, పూల బాషా ,ఎన్.బి.కె నారాయణ స్వామి, చెర్లోపల్లి రామకృష్ణ, మారుతి గౌడ్, స్టూడియో రాజు ,గోవింద్ ,లోకేష్ ,వెంకటేష్ ,రాయల్ ,నాగార్జున, శివ ,శ్రీకాంత్, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

## గుర్తుకొస్తున్నాయి చిన్ననాటి అల్లరి చిలిపి చేష్టలు

## గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** 1999లో పదవతరగతి పాసైన తర్వాత ఏదో ఒక సందర్భంలో కలిసిన వాళ్ళు కొంతమంది ఉంటే మరో కొంతమంది విద్య, ఉపాధి, వివాహం మరియు ఇతర కారణాలతో ఎక్కడెక్కడికో వెళ్లి స్థిరపడటం జరిగింది. అయితే 25సంవత్సరాల క్రితం ఈ పాఠశాల గడిపిన ఆనందక రమైన క్షణాలు మిగిలిన మధురానుభూతులు, ఆత్మీయ పలకరింపలు, ఉపాధ్యాయుల వాత్సల్యం మరుపురానివి. ఈ 25 సంవత్సరాలలో జీవన పోరాటంలో విద్యా, ఉద్యోగం, పెళ్లి, పిల్లలు బాధ్యతలలో మునిగితేలిన మనం. మన ఊరుకుల పరుగుల జీవితాల్లో ఒక రోజుని మరలా మన మిత్రులతో, ఉపాధ్యాయులతో గడిపి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొనే అపూర్వ అవకాశం ఈ ఆత్మీయ కలయిక. వారి వారి కుటుంబాలతో సహా పాల్గొని ఈ రోజునీ మన జీవితాలలో మరో మధుర జ్ఞాపకం గా మాలచుకోవాలని కోరుకుంటున్నామని పూర్వ విద్యార్థులు తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ మల్లారెడ్డి అధ్యక్షతన ఆదివారం 1998-99 10వ తరగతి బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక సమ్మేళనం కార్యక్రమాన్ని పాఠశాల ప్రాణాంగంలో సందడిగా నిర్వహించారు, అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పూలమాలు వేసి శాలువ కప్పి మెమోటాలు అందజేసి ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తల్లితండ్రుల తర్వాత విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు దైవంతో సమానమని గురువుల్ని నేర్పిన విద్యా ఈరోజు ఇతర రాష్ట్రాల సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, వివిధ ఉద్యోగాలు స్థిరపడి ఎంతో సంతోషం గడుపుతున్నామని తెలిపారు. అనంతరం ఎక్కడెక్కడో ఉన్న వారంతా ఒక చోట చేరుకుని ఎంతో సంతోషంగా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకుంటూ పాఠశాల ప్రాణంగామంతా పండుగ వాతావరణం సంతరించుకుంది, చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సాయం కింద ప్రాథమిక పాఠశాలకు 20 వేలు, జిల్లా పరిషత్ పాఠశాలకు 30వేలు రూపాయలు విద్యార్థులు విరాళం ఇవ్వడం జరిగింది. చదువు చెప్పిన ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు అందరూ కలిసి విందు భోజనం ఆరగించారు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, 1999 సంవత్సరంలో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు చిదానందప్ప, వెంకటరామయ్య, వెంకటరమణ, రామిరెడ్డి, గోవిందప్ప, వెంకటేసులు, రామకోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్, హనుమంత నాయక్ ,వెంకట రెడ్డి, హేమనాథ్, ప్రసాద్, సురేష్, సత్యనారాయణ, జయచంద్ర నాయక్, అనంతలక్ష్మి, చంద్రకళ, సుమలత, శివగంగా, రామ్మోహన్, ఫిరోజ్, పాండు నాయక్, శివ, 1998-99 పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 'జై బాపూజీ.. జై భీమ్.. జై సంవిధాన్' కరపత్రాలు విడుదల




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ జాతీయ కాంగ్రెస్ పార్టీ మరియు రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో బాబా సాహెబ్ డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గుంతకల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం మహేంద్ర ఆధ్వర్యంలో జిల్లా నాయకులు రహమతుల్లా, షేక్ అలం నవాజ్, నబి రసూల్ సమక్షంలో జై బాపూజీ జై భీమ్ జై సంవిధాన్ కరపత్రాన్ని ప్రారంభించి, గుంతకల్లు మెయిన్ రోడ్డులో కరపత్రం పంచడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాలకు ఆరాధ దైవం లాంటి వ్యక్తిని అవహేళనగా మాట్లాడుతూ భారత దేశ ప్రజలను పీడింపబడుతున్న మోడీ ప్రభుత్వం, మరి ఈ దేశంలో కులాలను మతాలను రెచ్చగొడుతూ, రైతులను మభ్యపెడుతూ బడుగు బలహీన వర్గాలకు అణచివేసే విధంగా చూస్తూ చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా దళిత గిరిజన ముస్లిం మైనార్టీ బీసీలు వారిగా కుల గణన చెయ్యకుండా దళిత గిరిజనులకు ఆర్థిక అభివృద్ధికి నోచుకోక మధ్యతరగతి కుటుంబాలు నలిగిపోతుంటే ధనవంతులైన బడాబాబులకు గౌతమ్ అదానీకీ భారతదేశం ఆస్తులు కట్టు పెడుతూ ఆర్థికంగా వారిని ఆదుకుంటూ వారికి లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దారాదత్తం చేస్తున్నారు. రైతులకు రుణాలు మాఫీ చేయాలంటే మోడీ ప్రభుత్వానికి చేతులు రావు పేద కుటుంబాలను ఆదుకోవాలంటే చేతులు రావు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే చేతులు రావు దేశం వదిలేసి పారిపోయే ధనవంతులకు లక్షల కోట్లు. రూపాయలు వారికి ఇస్తున్నారు. భారత రాజ్యాంగంపై కేంద్ర మంత్రిగా అమిత్ షా ప్రమాణం చేసి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారతరాజ్యాంగ నిర్మాతను అవహేళనగా మాట్లాడి అవమానపరచడం కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని, మోడీ ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపి, ప్రజలను మోసం చేసే విధంగా బిజెపి ప్రభుత్వాన్ని ఎండగట్టాలని, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ఉత్తాసు పలుకుతున్నారని, ప్రజలకు కరపత్రాల ద్వారా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎం సువర్ణ, ముస్తఫా, నరసన్న, రామచంద్ర, కుమార్, జిలాన్, శ్రీనివాసులు, కిష్టప్ప, నితీష్, దాదాఖలందర్; షరీఫ్, సుల్తాన్, రోషన్, గోపి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి




## జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోట్రేస్, సంతోష్ కుమార్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 22వ రాష్ట్ర మహాస భలు ఫిబ్రవరి 6, 7, 8, 9వ తేదీలలో శ్రీకాకుళం జిల్లా కేంద్రంగా జరుగుతున్నాయని, వాటిని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొట్రేష్, సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం స్థానిక స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన కరపత్రాలను, లోగోలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అందరికీ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం, పాలక పక్షాలు విఫలమయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో యువకులు పెద్ద ఎత్తున ఉన్నప్పటికీ వారికి కల్పించవలసిన హక్కులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగినప్పటికీ, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, కియా పరిశ్రమంలో ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ తరుణంలో శ్రీకాకుళం జిల్లా కేంద్రంగా జరుగుతున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభలలో 6వ తేదీ ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు కోరారు. 7, 8వ తేదీలలో రాష్ట్ నలుమూలల నుంచి వచ్చే 1000 మంది ప్రతినిధులతో మూడు రోజులపాటు దేశం, రాష్ట్రంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుని యువతను మమేకం చేసి భవిష్యత్తు ఉద్యమాలకు నాంది పలుకుతామన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, నవీన్ ఉరవకొండ నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అమిత్ షా రాజీనామా చేయాలని కోరుతూ...

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ అబ్బాస్ రెహ్మాన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి సోనియా సీనా డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నాయకులు ఆర్టీసీ బస్టాండ్, స్థానిక గడియార స్తంభం, పాత బస్టాండ్, చర్చి సర్కిల్ తదితర ప్రాంతాల్లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీవ్ నామాను డిమాండ్ చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అమిత్ షా పార్లమెంట్ వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసి అంబేద్కర్‌ను అవమానించడం భారతజాతిని అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. భాజపా కుల మత రాజకీయాలను ప్రోత్సహిస్తోందని, భాజాపాకు రాజ్యాంగంపై కనీస గౌరవం లేదని విమర్శించారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను అమలు చేయాలని చూడడం సరైన విధానం కాదని సూచించారు. అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పాలని, ఆయన తన హెూం మంత్రి పదవికి బేషరతుగా రాజీనామా చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ పట్టణ అధ్యక్షులు తాటిచెర్ల సుధాకర్, కాంగ్రెస్ శ్రేణులు ఎం ఓబులేష్, జమీర్, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల భక్తులపై టీటీడీ బోర్డు వివక్ష వీడాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** తిరుమల భక్తులపై టీటీడీ బోర్డు వివక్ష వీడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ సిపిఐ పార్టీ కార్యాలయం నందు పత్రిక విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం రద్దీ సృష్టించడానికి వేలాది మంది భక్తులను గుంపులుగా వచ్చే విధంగా చేయడం, ఒకే సారి గేట్లు ఎత్తివేయడంతో ఈ దర్ఘటన జరిగిందన్నారు. ఈ ఘటనలో పాలక మండలం సభ్యులు, ఎగ్జిక్యూటివ్ అధికారి నిర్లక్ష్యం స్పష్టం కనబడిందన్నారు. తిరుమలకే అప్రతిష్టత, మచ్చ తెచ్చే విధంగా టీటీడీ బోర్డు వ్యహరించదని విమర్శించారు. కావున ప్రభుత్వం జోక్యం చేసుకుని టీటీడీ బోర్డులో సంస్కరణాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అర్బన్ ఏరియాల్లో 2 సెంట్లు, రూరల్ ఏరియాల్లో 3 సెంట్లు స్థలం ఇస్తామన్నారు. ఇంత వరకు అమలుకు నోచుకోలేదు. దీంతో వెంటనే ఈ పథకాన్ని అమలు చేయడంతోపాటు ఇళ్ల నిర్మాణాలకు ఇస్తామన్నా రూ.4లక్షలును రూ.5 లక్షలకు వెంచలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఈ నెల 20మున్సిపల్ కార్యాలయం వద్ద లబ్దిదారులతో ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ, రూరల్ అధ్యక్షులు గోపినాథ్, రాముురాయల్, సహయ కార్యదర్శి ఎస్ఎండీ గౌస్, నాయకులు వెంకట్నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బీసీ కుల్లాయప్ప ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు తలారి సురేష్, ఈశ్వరయ్య, చితాంబరం, తదితరులు పాల్గోన్నారు.



## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగు ల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ను ఆదిఎ ారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్వగృహం నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మం లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి , కదిరి తాలూకా యూనిట్ గౌరవా ధ్యక్షులు ఆత్మారెడ్డి, అధ్యక్షులు ఫకృద్దీన్ , అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ హుస్సేన్, కదిరి తాలూకా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయసం హరిప్రసా ద్, సెక్రటరీ నాగమణి, ట్రెజరర్ చిన్నయ్య శెట్టి, సుధాకర్ , దేవ్లా నాయ క్, ఉపేంద్ర రెడ్డి, బాబా వలి, రామాంజనేయులు, రాంప్రసాద్ రెడ్డి, హేమల త, ప్రసన్నకుమారి, రామాంజులు పాల్గొన్నారు.

## గోకులం షెడ్లను ప్రారంభించిన సర్పంచ్



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గేమే నాయక్ తండా పంచాయతీ లో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లను గేమే నాయక్ తండా గ్రామ సర్పంచ్ కాంతమ్మ సంబంధిత అధికారులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. సర్పంచ్ కాంతమ్మ మాట్లాడుతూ రైతాంగం బాగుంటే సమాజం బాగుంటుందనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం రైతు అభ్యున్నతి, ఆదాయ వనరుల కోసం పాడి పరిశ్రమల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ పథకం ద్వారా ఈ గోకులం షెడ్ల ను అత్యధికంగా మన మండలానికి మంజూ ు చేయించిన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ గోకులం షెడ్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల కన్వీనర్ శంకర్ నాయుడు, నాయకులు ఉత్తన్న నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీ రాములు నాయక్, వెంకట రమణ, సచివాలయ సిబ్బంది విజయ్ కుమార్, మహేష్ నాయక్, రామాంజులు నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : తలపుల మండలం రెడ్డెంవారిపల్లికి చెందిన ఇడగొట్టు చంద్ర (42) మనస్థాపానికి గురై ఉరి వేసుకుని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు గత కొన్ని రోజుల క్రితం ఒడిసిలో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. ఆదివారం మనస్థాపానికి గురై తాను బాడుగకు ఉన్న ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని మృతి చెందారని చెప్పారు. ఆత్మహత్య విషయమై పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు సంఘటన సంఘటన ప్రాంతానికి చేరు కొని, మృతుని వద్ద ఉన్న మొబైల్ ద్వారా సమాచారం సేకరించారు. మృతుని బంధువులకు సమాచారం అందించి, అనంతరం పోస్టు మార్టం నిమిత్తం కదిరికి తరలించినట్లు పోలీసులు చెప్పారు.

## తాడిపత్రిలో మహిళలకు ముగ్గులు పోటీలు

**– బహుమతులు ప్రదానం చేసిన డిప్యూటీ కలెక్టర్ రాచురే సునీత బాయి**



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని అంబా భవాని దేవాలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆలయ పాలక వర్గ సభ్యులు, మహిళ మండలి సభ్యులంతా కలసి ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా నేషనల్ హైవే కర్నూల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాచురే సునీత భాయ్ విచ్చేసి ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులను అందజేశారు. అనంతరం స్వకుల సాలి సమాజం మహిళ పాలక వర్గాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వకుల సాలి సమాజం రాష్ట్ర అధ్యక్షులు కాంబ్లె నాగేష్,తాడిపత్రి స్వకుల సాలి సమాజం ప్రెసిడెంట్ కేందోలే చంద్ర శేఖర్, మహిళ మండలి ప్రెసిడెంట్ మంజుల వాణి,సెక్రటరీ శారద,చంద్రకళ, సఫరె లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

**– ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీలో వివేకానంద జయంతి వేడుకలు – ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో యువత రక్తదానం**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** స్థానిక ఆర్ఎఫ్ రోడ్‌లో ఉన్న ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయంలో కేంద్ర యువజన, క్రీడా శాఖ అనుబంధ సంస్థల్కెన ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రగతి పథం సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి.ప్రసిల్లా అధ్యక్షతన వహించగా, సొసైటీ సహాయ కార్యదర్శులు, సభ్యులు హాజరై స్వామి వివేకానంద స్మరించుకుంటూ ఆయన పటానికి పుష్పాలతో నివాళులర్పిస్తూ స్మరించుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న యువత మాట్లాడుతూ.. ప్రపంచంలోనే భారతదేశం అత్యంత యువత గల దేశం.. ఇలాంటి దేశంలో ఆ దేశ అభివృద్ధి చెందాలంటే అది కేవలం యువత చేతుల్లో మాత్రమే ఉంటుందని, యువత ఎప్పుడ్కెతే తను అభ్యసించే విద్యలోనూ.. నిర్వహించే వృత్తిలో నైపుణ్యతను ప్రదర్శిస్తే ఆ దేశ అభివృద్ధిలో ఎంతోగానో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో స్వామి వివేకనంద స్ఫూర్తితో యువత రక్తదాన కార్యక్రమం చేపట్టారు. ఈ రక్తదాన



శిబిరంలో విశాఖపట్నం స్వచ్ఛంద సేవకుడు సాయి ఆదిత్యను ప్రత్యేకంగా స్వచ్ఛంద రక్తదానం చేసినందుకుగాను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు ఆయన్ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహాయ కార్యదర్శి షేర్ చాంది, అలేఖ్య, ముత్యాలమ్మ, లావణ్య, ప్రగతి పదం సభ్యులు నాగ శివ, కే.విశ్వనాథ్, కే.మల్లికార్జున, సి.కుమార్, ఉత్తరాంచల్ యూనివర్సిటీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థి రిత్విక్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో అభివృద్ధి దిశగా పంచాయతీరాజ్...

**– నూతన శోభను సంతరించుకుంటున్న గ్రామీణ ప్రాంతాలు**
**– జనసేన జిల్లా నాయకులు బళ్లారి అనిల్ కుమార్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కని విని ఎరగని రీతిలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో పంచాయతీరాజ్ శాఖ అభివృద్ధి దిశగా శరవేగంగా పయనిస్తుండడం శుభపరిణామం అని జనసేన పార్టీ జిల్లా నాయకులు బళ్లారి అనిల్ కుమార్ అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల్లో చేయలేని పనులను కేవలం ఆరు నెలల కాలంలోనే పవన్ కళ్యాణ్ ఎంతో చిత్తశుద్ధితో 3750 కిలోమీటర్ల రోడ్లు, 22,500 మినీ గో కులాలు , పి వి టి జి హ్యాబిటేషన్స్ 750 కోట్లతో చేయడం అంత ఆషామాషీ విషయం కాదన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో అవినీతికి తావు లేకుండా అభివృద్ధి కి బాటలు వేసిన ఘనత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి దక్కుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధితో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని బళ్లారి అనిల్ కుమార్ అభిప్రాయపడ్డారు.

## కుంచపు వెంకటేశులును సత్కరించిన వడ్డెర్లు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నగరంలోని వడ్డెర్ల సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశులును గార్లదిన్నె, మర్తాడు, వడ్డెరులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వడ్డెర్ల సమస్యల గురించి చర్చించి వడ్డెర్లపై జరుగుతున్న అన్యాయాలను తెలిపి వారికి అండగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కుంచపు వెంకటేశులు మాట్లాడుతూ.. వడ్డెర్ల కోసం, వడ్డెర్ల సమస్యలపై పోరాటం చేస్తామని, ప్రభుత్వాల ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను వడ్డెరలందరికీ తెలియజేసి, అర్హుల్కెన వారందరికీ వచ్చే విధంగా అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గార్లదిన్నె, మర్తాడు, వడ్డెర కుల బాంధవులు బలరాముడు, చలపతి, తాతయ్య, కృష్ణమూర్తి, కిష్టప్ప, శేఖర్, శ్రీనివాసులు, చిదంబర రాజు, వెంకటనారాయణ, మంజునాథ్, పార్వతయ్య, ఉమామహేశ్వర్, బ్రహ్మయ్య, వడ్డే ఆది, చల్లా రామాంజనేయులు, లక్ష్మణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హజ్రత్ గాజువా సయ్యద్ మహమ్మద్ షా ఖాద్రి ఉరుసు

**– ఉత్సవాల్లో పాల్గొన్న టిఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష**



తాడిమర్రి, మేజర్ న్యూస్ : తాడిమరి మండల కేంద్రంలోని సయ్యద్ మహమ్మద్ షా ఖాద్రి దర్గా నందు ఒకటో సంవత్సరం గంధము ఉరుసు మహోత్సవం ఆదివారం నాడు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముంటిమడుగు వినోద్ కుమార్ పక్కీరా రెడ్డి మురళి గౌడ్ భాస్కర్ గౌడ్ శంకర్ నాయుడు గణేష్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ , టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి శ్రీకాళహస్తీ దేవాలయంలోని శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శనం చేసుకున్నారు. శ్రీకాళహస్తిలోని ఈశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించినట్లు వారు తెలియజేశారు. ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే శ్రావణికి స్వామివారి చిత్రపటంను బహకరించారు. అనంతరం వారు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే స్వగృహంనకు వెళ్లడం జరిగింది.ఎమ్మెల్యే గృహంలో ఎమ్మెల్యే శ్రావణిశ్రీని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆయన సతీమణి బృందమ్మ ఘనంగా సన్మానించడం జరిగింది.శ్రీకాళహస్తీశ్వరుడి శ్రీకాణిపాక గణపయ్య విగ్రహం అందించి శాలవాతో సన్మానించినట్లు తెలియజేశారు.



# మున్సిపల్ కార్మికుల సమస్యలు కూటమి ప్రభుత్వం పరిష్కరించాలి - సిఐటియు డిమాండ్

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మూడోరోజు పారిశుద్ధ్య కార్మికులు మోకాళ్ళ మీద నిలబడి అర్ధనగ్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు హిందూపురం పట్టణ కన్వీనర్ వి ఆర్ రాము పాల్గొని కార్యక్రమాన్ని ఉదేశించి మాట్లాడుతూ తెలుగుదేశం కుటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడు నెలలు గడిచినది. సిఐటియు ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో కార్యక్రమాలు చేస్తూ పలు సమస్యలపై వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. అయితే ఈ ప్రభుత్వం కార్మిక సమస్యల గురించి మాట్లాడకపోవడం బాధాకరం గత ప్రభుత్వమైతే ఎన్నికల సమీపిస్తున్న సమయంలో కార్మికులకు సంబంధించి కొన్ని జీవోలు కొన్ని హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ సందర్భంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ప్రతిపక్ష హోదాలో కార్మికులు సమ్మె చేస్తున్న సమయంలో శిబిరాల్లోకి వచ్చి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. హిందూపురంనికి సంబంధించి ఎమ్మెల్యే బాలకృష్ణ కార్మికుల టెంటులో కూర్చొని మీడియా సమక్షంలో కార్మికుల సమస్యలపై మాట్లాడి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. కార్మికులు గత మూడు రోజుల నుండి రోడ్డు పక్కన కూర్చొని నిరసన తెలియజేస్తూన్న కూటమి టిడిపి నాయకులు మద్దతు ఇవ్వకపోవడం కార్మికుల పట్ల వారికి ఉన్న



చిత్తశుద్ధి నిరూపమైనదని అన్నారు. ఇప్పటికైనా కార్మిక సమస్యలపై ఎమ్మెల్యే బాలకృష్ణ కూటిమి ప్రభుత్వంతో మాట్లాడి కార్మిక సమస్యలు పరిష్కరించాలని మునిసిపల్ యూనియన్ సిఐటియుగా డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్మిక సమస్యల పైన ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 16వ తేదీ నుండి కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలోకి వెళున్నారని దీనికి ప్రజా ఆరోగ్యం పట్ల ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలియజేస్తున్నాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ యూనియన్ కార్యదర్శి జగదీష్, అధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి ఆనంద్, జాయింట్ సెక్రెటరీ చంద్ర, ఉపాధ్యక్షులు రామచంద్ర, రామాంజనప్ప, బాబయ్య, కమిటీ సభ్యులు రమేష్, మహిళా కమిటీ సభ్యులు, కవితమ్మ, గంగ రత్నం, ఓబులమ్మ, సుబ్బలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మినీ గోకులం షెడ్డును ప్రారంభించిన టిడిపి నాయకులు..

రొళ్ల మేజర్ న్యూస్:మండల పరిధిలో గల కొత్తపాలెం గ్రామానికి చెందిన భాగ్యమ్మ అనే రైతు కు చెందినటువంటి మినీ గోకుల షెడ్డును ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపడుతూ ఉంది వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప,మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సప్ప,మండల కార్యదర్శి ఈరన్న, కస్టర్డ్ ఇంచార్జ్ భరత్, నాయకులు రవి,రంగధామప్ప గురుమూర్తి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగకు ముగ్గుల పోటీలు



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు జెసి ఫ్యామిలీ అభిమాని తలారి శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆశీస్సులతో గ్రామంలోని పురాతన ఆలయం చెన్నకేశవ స్వామి దేవాలయం నందు సంక్రాంతి పండుగ రోజు మధ్యాహ్నం 2గం, ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మొదటి బహుమతి 5లీ, ప్రెజర్ కుక్కర్, రెండవ బహుమతి 3లీ, ప్రెజర్ కుక్కర్ మరియు క్యారీ, మూడో బహుమతి 3లీ, ప్రెజర్ కుక్కర్ ప్రధానం చేయునట్లు ఆయన తెలిపారు. కావున గ్రామ పరిధిలోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసిన మంచి శివశంకర్

కదిరి,మేజర్ న్యూస్:కదిరి జనసేన నాయకులు, బ్లూ మూన్ విద్యాసంస్థల చైర్మన్ మంచి శివశంకర్, బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మన్నూరు భాస్కర్, పొద్దుటూరు కు చెందిన



జనసేన యువ నాయకులు శివకుమార్ ఆదివారం మంగళగిరిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిశారు. ఉప ముఖ్యమంత్రి కి కదిరి నియోజకవర్గం లోని జనసేన పార్టీ బలోపేతం చేపడు తున్న చర్యలతో పాటు నియోజక వర్గంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించినట్లు మంచి శివశంకర్ తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కదిరి లక్ష్మీనరసింహస్వామి ప్రసాదంతో పాటు చిత్రపటాన్ని బహు కరించి, దృశ్యాలువ కప్పి మంచి శివశంకర్ సన్మానించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మునిసిపాలిటీ పరిధిలో ఉన్న ఆర్టీసి కాలనీకి చెందిన యస్.ఇలియాజ్ కుమారుని వివాహం శ్రీ కంఠపురంలో గల జేవియస్ ప్యాలెస్‌లో జరిగిన పెళ్లి వేడుకలలో కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు యంయచ్ ఇనాయతుల్లా, అసెంబ్లీ కోఆర్డినేటర్ ఎంఇ కిఫాయతుల్లా హాజరయ్యారు. అదే విధంగా పట్టణం ముక్కడిపేట చెందిన ఇనాయత్ కుమార్తె వివాహం 7 స్టార్ పంక్షన్ హాల్ జరిగిన శుభ కార్యక్రమానికి వీరిద్దరూ హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## టిడిపి నాయకులు జెవీఎస్ వెంకటస్వామి మృతి పార్టీకి తీరని లోటు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ చైర్మన్ వెంకటస్వామి అనారోగ్యం కారణంగా బెంగళూరు ఆసుపత్రిలో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హిందూపురం పట్టణంలో జేవిఎస్ నివాసం నందు వెంకటస్వామి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి డైరెక్టర్ బే వనహళ్లి ఆనంద్, కౌన్సిలర్ ఉమా శంకర్, తెలుగు యువత తిమ్మరాజు రఘురాం, పాల్గొన్నారు.



## శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు - ఎస్పీ వి రత్న



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండగ ఆనందంగా సందడిగా జరుపుకోవాలి సంక్రాంతి పండుగ పురస్కరించుకుని జిల్లా ప్రజలు, పోలీస్ కుటుంబాలు మరియు మీడియా సోదరులకు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండగ అందరిలో ఆనందాలు నింపాలని ఇంటిల్లిపాది ఈ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. భోగి, మకర సంక్రాంతి, కనుమలను జిల్లా ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

## జేవీఎస్ వెంకటస్వామి మృతి... పార్టీకి తీరని లోటు

### - టిడిపి నాయకులు పల్లా లక్ష్మికుమార్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ జే ఇ వెంకట స్వామి మృతి చాలా బాధాకరం. ఆయన లేని లోటు తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని పల్లా లక్ష్మి కుమార్ అన్నారు. ఇందిరానగర్ లో వెంకటస్వామి భౌతిక కాయానికి పూలమాల వేసే నివాళులర్పించారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు.

## ప్రజలందరు సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలి..



శింగనమల,మేజర్ న్యూస్ : భోగ భాగ్యాల భోగి.. సుఖ సంతోషాల సంక్రాంతి.. కమ్మని వంటల కనుమ.. కలబోసి అందరి ఇంట ఆనందం వెల్లివిరియాలని అనంతపురము జిల్లా వైసీపీ నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శింగనమల నియోజకవర్గ ప్రజలకు , అనంతపురం జిల్లా ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి కుటుంబం భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ హిందూపురం పట్టణ అధ్యక్షురాలు 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద162 వ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షురాలుగా నియామకం అయినా తర్వాత మొదటి కార్యక్రమం సందర్భంగా పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. మరియు స్వామి వివేకానంద గురించి ఆయన గొప్పతనం గురించి వివరించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల ఏఆర్ఓ మేడికుర్తి హరి, సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, జిల్లా సంయోజక్ రమణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, పట్టణ ఆర్ఓ శివప్ప,మాజీ పట్టణ అధ్యక్షులు నగేష్, సీనియర్ నాయకులు ఆదిమూర్తి, లేపాక్షి మండల అధ్యక్షులు మూర్తి, హరి, వెంకటేష్, నాగరాజు, శ్రీనివాసులు, మహాలక్ష్మి, హేమ శ్రీ, లక్ష్మి, భారతీయ జనతా యువమోర్చా రవితేజ రెడ్డి, మారుతి, శిరీష, సునీల్, సంతోష్ రెడ్డి, జై కృష్ణ, దత్తు, రవి, శ్రావణ్, రఘు, అఖిల్, కార్తీ, వినయ్, రవి, నరేష్, పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ కమ్యూనిటీ మాజీ చైర్మన్ జేవీఎస్ వెంకటస్వామి మృతి

### - తీవ్ర దిగ్భ్రాంతి చెందిన సాదుశెట్టి సంఘం నాయకులు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ జే ఇ వెంకట స్వామి మృతి చాలా బాధాకరం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని అలాగే సాధుశెట్టి సంఘం అధ్యక్షులుగా సుదీర్ఘ కాలం పాటు సేవలందించి ఎంతో ఆరాటంతో సాదిశెట్టి సంఘాన్ని తను ముందుండి నడిపించే అభివృద్ధి చేసిన మహోన్నతమైన వ్యక్తి వెంకటస్వామి అని సాదిశెట్టి సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు.



## స్వాతి క్లినిక్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్వాతి క్లినిక్ నందు ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివేకానందుడి చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వివేకానందుని యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బయా రెడ్డి ,శివారెడ్డి, ధనంజయ, రవికుమార్, మహేంద్ర నాయక్, రామప్ప, అశోక్ కుమార్, పురుషోత్తం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఈఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి సవితమ్మ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి యస్.సవితమ్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ 2025 క్యాలెండర్ను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి నాగభూషణ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముచ్చుకోట సురేష్ బాబు వైస్ చైర్మన్ వలిగొండ రామకృష్ణ జిల్లా గౌరవాధ్యక్షుడు కోటి మల్లేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రగిరి వెంకట నారాయణ ఆదినారాయణ పెనుగొండ హరికృష్ణ తదితరులు ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ క్యాలండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మంత్రితో మాట్లాడుతూ.. వివిధ డిపార్ట్మెంట్స్ ఉన్న రిజర్వేషన్ ఉద్యోగుల సమస్యల పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ న్యాయమైన సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## గౌడనహల్లి సంక్రాంతి గ్రామీణ క్రీడా ప్రీమియర్ లీగ్‌లో ఎలైట్ ఈగల్ జట్టు ఘన విజయం

మడకశిర, మేజర్ న్యూస్ :మండల పరిధిలో ని గౌడనహల్లి గ్రామ పంచాయితీ, జమ్మానిపల్లి, తురకవాండ్లపల్లి మరియు గౌడనహల్లి గ్రామాల యువకులు సంక్రాంతి ప్రీమియర్ లీగ్ ను ఏర్పాటు చేశారు. వివిధ పట్టణాలు నుండి ఉద్యోగ వ్యాపారం నిమిత్తం వెళ్లిన యువకులు గ్రామీణ క్రీడాకారులు 6జట్టు లుగా ఏర్పడి గౌడనహల్లి జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. క్రికెట్ ఆటల పోటీలలో భాగంగా . మొదటి మ్యాచ్ కాలనీ సూపర్ స్టార్ మచ్చా వారియర్స్ పై ఎలైట్ ఈగల్ జట్టు విజయం సాధించారు. అనంతరం రెండవ మ్యాచ్ లో భాగంగా ఎలైట్ ఈగల్ ఎనిమిది ఓవర్ లకు 112పరుగులు చేయగా, ఫ్రెండ్స్ లెవెన్ ఛేజింగ్ లో 99 పరుగులు చేసి ఓటమి పాలైంది. ఈ క్రికెట్ పోటీలో 13 పరుగులతో ఎలైట్ ఈగల్ జట్టు విజయం సాధించింది. బ్యాట్స్ మ్యాన్ అంజి 80పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.



## తపాలా శాఖను ప్రభుత్వ సంస్థగానే కొనసాగించాలి

### – వాసిరెడ్డి శివాజీ

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : కేంద్ర తపాలా శాఖను ప్రభుత్వ సంస్థగానే కొనసాగించాలని నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ వాసిరెడ్డి శివాజీ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఓయాసిస్ రెస్టారెంట్లో హిందూపురం డివిజనల్ తపాలా ఉద్యోగుల 18వ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి శివాజీ మాట్లాడుతూ తపాలా వ్యవస్థను పటిష్టం చేసేందుకు తపాలా శాఖలో ప్రధానమైన మార్పులను తీసుకొచ్చి ప్రజలకు మరింత సేవలందించాలన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద నెట్వర్క్ ఉన్న తపాలా శాఖను పటిష్టం చేసేందుకు సేవలను విస్తృతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలో 1,50,000 పోస్ట్ ఆఫీస్ లు ఉన్నాయని, అందులో 105 రీజినల్ ఆఫీసులను తీసివేయడం జరిగిందన్నారు. విద్యార్థులు చదువు కోసం ఉపయోగించే సేవలను రద్దు చేయడం సబబు కాదన్నారు. గ్యారెంటీగా ఉన్న రిజిస్టర్ పోస్టులను కూడా రద్దు చేశారన్నారు. దీని ద్వారా వినియోగదారులు పూర్తిగా నష్టపోయారన్నారు. ఉద్యోగులు జీతభత్యాలను పెంచమని డిమాండ్ చేయలేదని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రోత్సహించాలని,




తపాలా శాఖను ప్రభుత్వ రంగ సంస్థగానే కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రైవేటీకరణ ఆపాలని, తపాల శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి పెన్షన్ ఇచ్చేలా భరోసా కల్పించాలన్నారు. డిమాండ్లను తీర్చకపోతే మార్చి 11వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని వాసు రెడ్డి శివాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ సర్కిల్ ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్, ఏపీ సర్కిల్ సెక్రెటరీ డేవిడ్ రాజు, ఏపీ సర్కిల్ అసిస్టెంట్ సెక్రెటరీ రామకృష్ణ కుమార్, హిందూపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మార్కండేయ, హిందూపూర్ డివిజన్ సెక్రెటరీ భాస్కర్, తపాలా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మూడు రోజులు శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు..

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక శిల్పారామంలో మూడురోజుల పాటు సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుందని ఏవో రమేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సోమవారం భోగి సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ సహకారంతో మహిళలకు ముగ్గురు పోటీలు జరుగుతాయన్నారు. ప్రతిభ చూపిన మహిళలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతులు మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. 14 మంగళవారం సంక్రాంతి సందర్భంగా స్థానిక బిల్డర్లు ప్రదీప్, రమేష్ సహకారంతో జబర్దస్త్ కళాకారులు గల్లీ బాయ్ రియాజ్, రాజమౌళి, శాంతి స్వరూప్ లతో కామెడీ కార్యక్రమం సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 వరకు నిర్వహించడంతోపాటు పులివెందుల రాజా డాన్స్ అకాడమీ



వారిచే కూచిపూడి భరతనాట్యం డీజే నృత్యాలు జరుగుతాయన్నారు. 15న బుధవారం కనుమ సందర్భంగా సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు వినాయక డాన్స్ అకాడమీ ధర్మవరం వారిచే నృత్యాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సాంగ్స్ వివిధ కార్యక్రమాలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పాల్గొంటారన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 – 05 పదో తరగతి చదివిన పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ప్రధానోపాధ్యాయుడు ఖాదరవలి తో పాటు పూర్వ పు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని వారి యొక్క పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ.. 20 సంవత్సరాల తమ జీవిత శైలిని మిత్రులతో పంచుకుంటూ ఆహ్లాదంగా ఉత్సాహంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనమంతా వివిధ హోదాల్లో ఉన్న అందరం సమానమే అని మనలో ఎవరి కైనా ఇబ్బందులు ఏర్పడితే మనమంతా ఒకటే వారిని ఆదుకోనుటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులను దృశ్యాలు వలు, పూలమాలతో సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం పాఠశాల కు అవసరమగు కంప్యూటర్, ప్రింటర్ పరికరాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యనారాయణ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, నరసింహులు, శ్రీనివాసులు, రమేష్, వెంకటేష్,విశ్వనాథ్, అన్వర్, రెడ్డప్ప, పూర్వపు విద్యార్థులు వెంకటేష్, హరినాథ్ రెడ్డి, ముబారక్ బాబ్జాన్, వెంకటేష్, రెడ్డి ప్రసాద్, సురేష్, శారద, కవిత, తదితరులు పాల్గొన్నారు.



## ఆలూరు సాంబశివారెడ్డిని సన్మానించిన ఎన్వీ నారాయణ



శింగనమల,మేజర్ న్యూస్ :అనంతపురం జిల్లా వైసిపి నాయకులు ఆలూరు సాంబశివారెడ్డిని జిల్లా వైసిపి అధికార ప్రతినిధిగా ఎన్నికైన ఎన్వీ నారాయణ శాలువాతో సన్మానించి పూలహారం వేసి పుష్ప గుచ్చం అందించి ఘనంగా సన్మానించారు.అనంతరం శింగనమల నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త యం.వీరాంజనేయులు,వైసిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మూడ్ శ్రీనివాస నాయక్ లను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎన్వీ నారాయణ మాట్లాడుతూ తనకు జిల్లా వైసిపి అధికార ప్రతినిధి పదవి రావడానికి సహకరించిన జిల్లా వైసీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డిని ఆయన నివాసంలో కలసి సన్మానించినట్లు తెలియజేశారు.తనపై నమ్మకం ఉంచి అధికార ప్రతినిధిగా ఎన్నిక చేయబడిన వైసిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, అనంతపురం జిల్లా వైసిపి నేత ఆలూరు సాంబశివారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

వైసిపి పార్టీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని జిల్లా అధికార ప్రతినిధి ఎన్వీ నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ . లక్ష్మీనారాయణ, యువ నాయకులు ఆలూరు ఎర్రిస్వామి రెడ్డి,వైసిపి నాయకులు పూజారి వెంకట రమణ,శివపురం వడ్డే వెంకటేష్ ,మూడ్ రవికుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన ఆవోపా సంక్రాంతి వేడుకలు..







**అనంతపురం మేజర్ న్యూస్ :** ఉమ్మడి కుటుంబం అంతరించిపోతున్న నేపథ్యంలో కుటుంబ విలువలను చాటి చెప్పాలని సదుద్దేశంతో ఆత్మీయ కుటుంబ సమ్మేళన కార్యక్రమాన్ని జిల్లా , పట్టణ ఆవోపా సంయుక్తంగా ఘనంగా నిర్వహించింది. ఓం సంగీత నృత్య కోలాట శిక్షణ సంస్థ కౌసల్య బృందం ప్రదర్శించిన పిల్లలు పెద్దల సాంప్ర సాంప్రదాయ సాంస్కృతిక నృత్య కోలాట పాటల దృశ్యాలు హాజరైన పలువురిని ఆకట్టుకున్నాయి. బోల్ బేబీ బోల్ శ్రీఫేమ్ పాడుతా తీయగా ఈటీవీ ఫేమ్ సింగర్ ఆదిత్య సాకేత్ భక్తి పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. చిన్నారి హారిణి అదివో అల్లదివో, ప్రణవాలయ పాటకు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ఎంతో అద్భుతంగా ఉన్నది. గ్రామీణ వాతావరణం తలపించే విధంగా ఒకరోజు ముందుగానే సంక్రాంతి పండుగ వచ్చింది అని పిల్లలు పెద్దలు ఆట పాటలతో ఆలరించారు. భోగి మంటలు చుట్టూ తిరుగుతూ నృత్య కోలాటాలతో భక్తి పాటలతో పరవశంతో పండుగ వాతావరణాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమానికి సాంప్రదాయ వస్త్రాదారణలో ఆవోపా కుటుంబ సభ్యులందరూ పెద్ద ఎత్తున హాజరు కావడం విశేషం. ఉమ్మడి కుటుంబం ఆవశ్యకతపై కవి అష్టావధాని అయిన ఏలూరు వెంకన్న తన అద్భుత ప్రసంగంతో



కుటుంబ విలువలను చాటి చెబుతూ వాటిని తూచా తప్పకుండా అనుసరించాల్సిన అవసరాన్ని ఎంతో చక్కగా చేసిన ఉపన్యాసం సభికులను ఎంతో ఆకట్టుకుంది. రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన దూపకుంట్ల శబరిని ఈ సందర్భంగా ఆవోపవారు సన్మానించడం జరిగినది. అద్భుత ప్రదర్శన చేసిన ఓం సంగీత నృత్య కోలాట శిక్షణ సంస్థ కౌసల్య బృందం వారికి, భక్తి పాటలతో ఆలోచించిన కే ఆదిత్య సాకేత్ కు, చిన్నారి హారిణికి , కుటుంబ విలువలను చాటి చెప్పిన ఏలూరు వెంగన్నకి ఆవోపా వారు ఆత్మీయంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం అతిథులుగా పుర పెద్దలు గోపా మచ్చా నర్సింహులు, మేడా రామ్ నాథ్ ఆదిశేషయ్య , శ్రీరామ్ సుధాకర్ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో క్రమశిక్షణతో ఆవోపవారు నిర్వహించిన తీరును పలువురు ప్రశంసించడం కోసమెరుపు. జిల్లా ఆవోప అధ్యక్షులు భవనారి వెంకటేష్ బాబు, జయంతి సత్యారామ్ కార్యవర్గ సభ్యులు, పట్టణ శాఖ అధ్యక్షులు ఏవీఎస్ ప్రసాద్, విజయ్ కుమార్ వారి కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. అవోప జిల్లా అధ్యక్షులు భవనారి వెంకటేష్ బాబు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.















# ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలి

**- అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం**

**- జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** భోగ భాగ్యాల భోగి.. సుఖ సంతోషాల సంక్రాంతి.. కమ్మని వంటల కనుమ.. కలబోసి అందరి ఇంట ఆనందం వెల్లివిరియాలని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. 'మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక మకర సంక్రాంతి' అని పేర్కొన్నారు. పండుగ సంబరాలతో తెలుగులోగిళ్లు శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న మాటకు కట్టుబడి దేశచరిత్రలో ఏ రాష్ట్రంలోనూ చేయని విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నదాతల సంక్షేమానికి చర్యలు తీసుకున్నారని అనంత గుర్తు చేశారు. ప్రతి కుటుంబం భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.

# రంగీలే పీర్ సాహెబ్ ఉరుసులో పాల్గొన్న నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం



**అనంతపురం క్రైం మేజర్ న్యూస్ :** నగరంలోని గుత్తి రోడ్డులో వెలిసిన ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం రంగీలే పీర్ సాహెబ్ ఖాజా గరీబ్ నవాజ్ ఉరుసు మహెూత్సవ కార్యక్రమానికి నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు సైఫుల్లా బేగ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాల నుంచి రాష్ట్రాల నుంచి దర్శనం చేసుకునేందుకు వేల సంఖ్యలో భక్తులు రావడం ఆనవాయితీగా ఉందని వారు స్పష్టం చేశారు. నగరంలో పెద్ద ఎత్తున ఆయన అభిమానుల నేతృత్వంలో ఉరుసు అత్యంత వైభవంగా సాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.